
RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 36, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 08 - మే - 2026 , వెల రూ.5/-

# కేరళలో ప్రధాని మోదీని అమిత్‌షాలను ఓడించాం

## మెట్రో ఫేజ్--2కు ఆమోదం తెలపండి

- ★ వాళ్లకు ఒక్క సీటే దక్కింది
- ★ ప్రాజెక్టుల్లో కేంద్ర ప్రభుత్వం భాగస్వామిగా ఉండాలి
- ★ ఎయిర్‌పోర్ట్--ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్--3 కింద చేపట్టండి
- ★ ఇప్పటికే డీపీఆర్ సమర్పించామని వెల్లడి
- ★ కేంద్రమంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి





న్యూఢిల్లీ:తాజాగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా కేరళలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం మధ్యాహ్నం ఢిల్లీకి వచ్చిన ఆయన విమానాశ్రయంలో విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు స్పందించారు. 'కేరళలో కాంగ్రెస్ విజయం సాధించింది. అక్కడ రాహుల్, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గేలు నరేంద్ర మోదీ, మిగతా..2లో




## కేటీఆర్ పై క్రిమినల్ కేసు నమోదు

- రైతు సంగ్రామ సదస్సు వేదికగా రాహుల్, రేవంత్ లపై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు
- కేటీఆర్ వ్యాఖ్యలు అనుచితంగా ఉన్నాయంటూ కాంగ్రెస్ నేతల ఫిర్యాదు
- బీఎన్ఎస్ సెక్షన్లు 504, 505 కింద కేసు నమోదు చేసిన పోలీసులు

## కొత్త ప్రభుత్వానికి అడ్డుపడం.. ఆ వదంతులను నమ్మొద్దు: స్టాలిన్




ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామన్న డీఎంకే అధినేత

కొత్త ప్రభుత్వం ఏర్పడటానికి అడ్డుపడబోమని స్పష్టీకరణ

మరో ఎన్నిక లేదా రాజ్యాంగ సంక్షోభం కోరుకోవడం లేదన్న స్టాలిన్



## నెల్లూరులో మహానాడు పనులకు శ్రీకారం..

- చరిత్రలో నిలిచేలా నిర్వహిస్తామన్న నేతలు
- భూమి పూజలో పాల్గొన్న మంత్రులు, ఎంపీలు
- టీడీపీ చరిత్రలో తొలిసారిగా నెల్లూరులో మహానాడు నిర్వహణ
- మే 27 నుంచి 29 వరకు ఇఫ్కో సెజ్‌లో మూడు రోజుల వేడుక

నెల్లూరు: తెలుగుదేశం పార్టీ ప్రతి ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడు సన్నాహాలు నెల్లూరు జిల్లాలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మిగతా..2లో

## 'ఆపరేషన్ సిందూర్' దెబ్బ.. ఆర్థికంగా కుదేలైన పాకిస్థాన్

సైనిక చర్య 'ఆపరేషన్ సిందూర్'తో పాక్ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం




పెట్టుబడులు, పర్యాటకం, ఎగుమతుల రంగాలు కుదేలు

భారత్, బంగ్లాదేశ్ వైపు మళ్లుతున్న అంతర్జాతీయ ఆర్డర్లు

భారీగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం.. మందగించిన జీడీపీ వృద్ధి

# తమిళనాట రాజకీయ థ్రిల్లర్..

## విజయ్ ప్రభుత్వ ఏర్పాటుపై గవర్నర్ బ్రేక్!

ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్ ప్రతిపాదనను తిరస్కరించిన గవర్నర్

తగినంత సంఖ్యాబలం లేదని గవర్నర్ ఆర్వీ అర్లేకర్ అసంతృప్తి

ఫ్లోర్ టెస్ట్‌కు తాను సిద్ధమని గవర్నర్‌కు స్పష్టం చేసిన విజయ్

మిత్రపక్షాల మద్దతుపై గవర్నర్‌కు అనుమానాలు, ప్రశ్నలు

టీవీకే, అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు రిసార్టులకు తరలింపుతో పెరిగిన ఉత్కంఠ



తమిళనాడు : తమిళనాడు రాజకీయాలు తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. ఎన్నికల్లో అద్భుత విజయం సాధించిన నటుడు విజయ్ నేతృత్వంలోని మిగతా..2లో



## హైదరాబాద్‌లో 40 కి.మీ పొడవైన కొత్త మెట్రో కారిడార్‌కు ప్రణాళిక

- హైదరాబాద్‌లో మరో మెట్రో అద్భుతం.. భూమి లోపల, పైన, ఆకాశంలో ప్రయాణం!
- శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి స్కిల్ యూనివర్సిటీ వరకు నిర్మాణం
- అండర్‌గ్రౌండ్, ఎలివేటెడ్, భూమిపై వెళ్లేలా వినూత్న డిజైన్
- ఈ మార్గాన్ని ఫేజ్-3లో చేపట్టాలని కేంద్రానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి మిగతా..2లో

## రెండు తెలుగు రాష్ట్రాలకు 3 రోజుల పాటు వర్ష సూచన

### ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం

ఉపరితల ద్రోణి.. కొన్ని రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు

ద్రోణి ప్రభావంతో మూడు రోజుల పాటు వర్షాలు పడతాయని వెల్లడించిన వాతావరణ శాఖ



హైదరాబాద్/అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలతో అల్లాడుతున్న ప్రజలకు వాతావరణ శాఖ ఉపశమనాన్ని కలిగించే వార్త చెప్పింది. మిగతా..2లో

## తమిళనాట రాజకీయ ఉత్కంఠ.. ఎమ్మెల్యేలతో విజయ్ కీలక భేటీ

తమిళనాట ప్రభుత్వ ఏర్పాటుపై కొనసాగుతున్న ఉత్కంఠ




టీవీకే ఎమ్మెల్యేలతో పనైయూర్‌లోని పార్టీ కార్యాలయంలో అధినేత విజయ్ సమావేశం

మెజారిటీకి 10 సీట్ల దూరంలో నిలిచిన టీవీకే పార్టీ




## విధులకు గైర్హాజరు.. 51 మంది వైద్యులపై ఏపీ సర్కార్ వేటు

- ఏపీలో 51 మంది ప్రభుత్వ వైద్యులను శాశ్వతంగా తొలగించిన ప్రభుత్వం
- ఏళ్ల తరబడి విధులకు అనధికారికంగా గైర్హాజరు కావడమే కారణం
- తొలగించిన వారిలో 8 మంది అసోసియేట్, 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు
- మరో 33 మంది వైద్యులకు ఛార్జ్ మెమోలు జారీ చేశామన్న మంత్రి సత్యకుమార్

# సంపద సృష్టితోనే సంక్షేమం..

## కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

- ★ ప్రారంభమైన కలెక్టర్ల 7వ కాన్ఫరెన్స్
- ★ గత ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్ల అప్పులు మిగిల్చిందన్న సీఎం
- ★ సంపద సృష్టి, అభివృద్ధి, సంక్షేమం ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయన్న చంద్రబాబు
- ★ ఫిర్యాదులను వంద శాతం పరిష్కరించాలని అధికారులకు కీలక ఆదేశం
- ★ రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదిరాయని వెల్లడి



అమరావతి: సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సచివాలయంలో ప్రారంభమైంది. రాష్ట్ర పాలనలో కీలకమైన ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, మంత్రులు, జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సదస్సు ప్రారంభంలో 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు దక్కించుకున్నందుకు మిగతా..2లో

## తిరుమలకు ఆధ్యాత్మిక శోభ.. వీధులు, సర్కిళ్లకు కొత్త పేర్లు

భక్తుల సౌకర్యార్థం రూ.కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆమోదం

తిరుమల వీధులు, సర్కిళ్లకు ఆధ్యాత్మిక, పౌరాణిక పేర్లు ఖరారు

నాలుగు మాడ వీధులకు నాలుగు వేదాల పేర్లతో నామకరణం

ధూపదీప నైవేద్యాల సాయాన్ని రూ.5,000 నుంచి రూ.10,000కు పెంపు

### అలిపిరి వద్ద రూ.4.75 కోట్లతో శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం యాగశాల

తిరుపతి: తిరుమల పురవీధులకు ఆధ్యాత్మిక, పౌరాణిక శోభను తీసుకువచ్చే దిశగా టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. క్షేత్రంలోని మాడ వీధులు, ప్రధాన సర్కిళ్లు, రహదారులకు చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం ఉన్న మహనీయుల పేర్లను ఖరారు చేసింది. టీటీడీ నియమించిన కమిటీ సిఫార్సుల మేరకు ఈ కొత్త పేర్లకు పాలకమండలి సమావేశంలో ఆమోదముద్ర మిగతా..2లో



## ఖమ్మంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 15వ డివిజన్‌లో అల్లిపురం, పుట్టకోట, కొత్తగూడెం ప్రాంతాలలో సీసీ డ్రైన్‌లు, సీసీ రోడ్ల నిర్మాణ అభివృద్ధి పనులకు ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ గురువారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కార్పొరేషన్ ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. కాలనీల్లో రహదారులు, డ్రైనేజీ సదుపాయాలను అభివృద్ధి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ సైదు బాబు గారు, స్థానిక నాయకులు, అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## బోనకల్ గ్రామ అభివృద్ధికి ఎంపీని కోరిన సర్పంచ్ బానోతు జ్యోతి కొండ

### సిమెంట్ రోడ్లు, బోర్‌వెల్స్ మంజూరు చేయాలని వినతిపత్రం అందజేత



నేటి శుభోదయ ::బోనకల్, మే 07 :; బోనకల్ గ్రామ అభివృద్ధి కోసం గ్రామ సర్పంచ్ శ్రీమతి బానోతు జ్యోతి కొండ ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డిని కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. అభివృద్ధి పనుల కార్యక్రమంలో భాగంగా గ్రామానికి విచ్చేసిన ఎంపీ కి గ్రామ సమస్యలను వివరించి, అత్యవసరంగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలని కోరారు. గ్రామంలోని పలు వార్డుల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ముఖ్యంగా 20 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే గ్రామంలో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని కొత్త బోర్‌వెల్స్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని సర్పంచ్ బానోతు జ్యోతి , సర్పంచ్ కొండ తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధుల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పోటు వెంకటేశ్వర్లు, షేక్ మేరా సాహెబ్, జరుపుల లావణ్య, తాళ్లూరి జ్యోతి, షేక్ మీరా సాహెబ్, షేక్ నౌషిన్, ఉప్పర శ్రీను, మరిదు శేష మరియు జరుపల శివకృష్ణ, షేక్ బాజీ, బండి వెంకటేశ్వర్లు గ్రామ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొని వినతి పత్రం అందజేశారు.

## ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నిందుతుడిని అదుపులోకి తీసుకొన్న కొణిజర్ల పోలీసులు

ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ ::: కొణిజర్ల మండల పరిధిలోని తనికెళ్ల గ్రామంలో అక్రమంగా ఐపీఎల్-2026 క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నిందుతుడిని కొణిజర్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వైరా ఏసీపీ సారంగపాణి తెలిపారు. తనికెళ్ల గ్రామంలోని అమ్మ టిఫిన్ సెంటర్ వద్ద ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ జరుగుతోందని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై సూరజ్ తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించా రన్నారు. ప్రధాన నిర్వాహకుడు గుగులోత్ వెంకటేష్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నిందుతుడు వద్ద నుండి రూ.3,000 నగదు, బెట్టింగ్‌కు సంబంధించిన 8 రాతపత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగతా నిందితులు అక్కడి నుంచి పరారయ్యారన్నారు. దర్యాప్తులో నిందితులు మొబైల్ ఫోన్ కాల్స్ ద్వారా ఆఫ్‌లైన్ విధానంలో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడైందన్నారు. బెట్టింగ్‌లో పాల్గొన్న వారి నుండి డబ్బులు సేకరించి, మ్యాచ్‌లు పూర్తైన తర్వాత కమిషన్ తీసుకుని మిగతా మొత్తాన్ని విజేతలకు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ మేరకు కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 103/2026 కింద తెలంగాణ గేమింగ్ యాక్ట్ సెక్షన్ 3 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

## పగడాల శ్రీవిద్యనాగరాజు కు అభినందనలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 53వ డివిజన్ కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య నాగరాజు పదవీకాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మం బిఆర్ టి యు జిల్లా ఆటో యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం బిఆర్ టి యు జిల్లా ఆటో యూనియన్ జిల్లా నాయకులు సత్తార్ మియా, జిల్లా శ్రీనివాసరావు, షేక్ జానీ మియా, తాటి వెంకన్న, ఎస్.కె పాషా, సయ్యద్ జిలాని పాషా, డి రవి, కొట్టి నరేందర్, సిహెచ్ నాగరాజు, ఏ శంకర్, టి సుమన్, నన్నే భాయ్, షరీఫ్ భాయ్, ఏ రవి,పాపారావు, భద్రం, వినయ్, ఎండి దస్తగిరి, మహమ్మద్, ప్రేమ్, నవీన్, మీరా భాయ్ తదితరులు పాల్గొని పగడాల శ్రీవిద్య నాగరాజు ని అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 53వ డివిజన్ అభివృద్ధికి, ప్రజాసేవకు పగడాల శ్రీవిద్య నాగరాజు చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందించిన ఆమెకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు రావాలని ఆకాంక్షించారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో పరీక్షల నిర్వహణపై అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మే 13 నుండి ప్రారంభమయ్యే పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల దగ్గర జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష ప్రశ్నపత్రాల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు మొదటి సంవత్సరం 10,344 మంది, ద్వితీయ సంవత్సరం 3562 మంది మొత్తం 13906 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. మొత్తం 37 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఐఈఓ కె. రవిబాబు, డిఈసి సభ్యులు ఎం సింహాచలం, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, టిజిఎస్పీడిసీఎల్, ఆర్టీసీ, గురుకుల డిసిఓ, ఆర్సిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదో వార్డుకు తాగునీటి ఊరట

### మంచినీటి ఎద్దడి నివారణకు బోర్వెల్ పంపు ఏర్పాటు చేసిన సర్పంచ్ బానోతు జ్యోతి కొండ

బోనకల్, మే, 07 :: బోనకల్ గ్రామంలోని పదో వార్డులో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ప్రత్యేక చర్యలు చేపట్టారు. వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని కొత్త బోర్వెల్ పంపును ఏర్పాటు చేయించి ప్రజలకు ఉపశమనం కల్పించారు. స్థానిక ప్రజల నుంచి వచ్చిన వినతులను వెంటనే స్వీకరించిన సర్పంచ్ జ్యోతి కొండ, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బోర్వెల్ పంపు పనులను పూర్తి చేయించారు. దీంతో పదో వార్డు ప్రజలకు తాగునీటి సరఫరా మెరుగుపడనుంది. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి , ఉప సర్పంచ్ కొండ మాట్లాడుతూ ...గ్రామంలో ఎక్కడా మంచినీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు.



### మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపిన తాళ్లూరు జ్యోతి

బోనకల్ గ్రామంలోని పదో వార్డులో నెలకొన్న మంచినీటి ఎద్దడిని నివారిస్తూ బోర్వెల్ పంపు ఏర్పాటు చేయించిన గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండకు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పదో వార్డు సభ్యురాలు తాళ్లూరు జ్యోతి మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను వెంటనే గుర్తించి పరిష్కారం చూపిన సర్పంచ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో గ్రామపంచాయతీ చురుకుగా పనిచేస్తోందని ఆమె పేర్కొన్నారు. స్థానిక ప్రజలు కూడా మంచినీటి సమస్య పరిష్కారంతో ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీ పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. పంచాయతీ వార్డు సభ్యులు జర్పులా లావణ్య, షేక్ మీరా సాహెబ్ మరియు గుగులోతు నాగేశ్వరరావు, జర్పులా శివకృష్ణ, షేక్ బాజీ, మూడవత్ శివ సాయి, బాదావత్ వెంకటేశ్వర్లు, భూక్యా జాను తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ నర్సింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. తలస్సేమియా, రక్తహీనత తో బాధపడుతున్న అనేకమంది రోగులకు ఉపయోగపడాలనే సదుద్దేశంతో నర్సింగ్ ఆఫీసర్స్ ఈ బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. నరేందర్ ప్రారంభించారు. సేవకి మారుపేరుగా చెప్పుకునే నర్సింగ్ సిబ్బంది ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారని, వారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. డాక్టర్ కీర్తిక వాళ్ళ హస్బెండ్ మోహన్ సాయి రక్తదానం చేసి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ రాజేంద్రప్రసాద్, బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ నీతిక, డాక్టర్ నజీర్, నర్సింగ్ సూపరింటెండెంట్స్ రత్నకుమారి, రోజమ్మ, పద్మ, లక్ష్మి, అమెలియా మేరీ, ల్యాబ్ టెక్నీషియన్ నందగిరి, టి ఎన్ ఓఏ తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ సిహెచ్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ యు రవికుమార్, జనరల్ సెక్రెటరీ వీరేష్, ట్రెజరర్ మాధవ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్రనాయక్ , జాయింట్ సెక్రెటరీ వసుమతి ,ఆరిఫ్ ఆర్గనైజర్ సెక్రెటరీ కొమ్ము నాగరాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఇసాక్ జాయ్ కన్వీనర్ నర్మదాసు లావణ్య, లీగల్ అడ్వైసర్లు ధనమ్మ, భవాని ,ఉమా ,కళ్యాణి ,రాజేశ్వరి, ఈసీ మెంబర్లు పృథ్వి రాజ్ ఝాన్సీ, నర్సింగ్ ఆఫీసర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాఘవ పురం టీం పై గార్లబడ్డు విజయం

### మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా అజ్మీర భీమా.



ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూరు క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏన్కూరు లో జరుగుతున్న 9 మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో గురువారం జరిగిన మ్యాచ్ లో రాఘవపురం టీం పై గార్లబడ్డ క్రీడాకారులు ఘన విజయం సాధించారు. మ్యాచ్ టాస్ గెలిచిన రాఘవపురం టీం ఫీల్డింగ్ ఎంచుకున్నారు. తొలుత గార్లఒడ్డు క్రీడాకారులు బ్యాటింగ్ చేసి 10 ఓవర్లకు గాను 105 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన రాఘవపురం టీం 10 ఓవర్లకు గాను 96 పరుగులు చేశారు. ఈ మ్యాచ్ లో అజ్మీర భీమ అనే క్రీడాకారుడు 27 బంతుల్లో 52 పరుగులు చేసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. ఇప్పటివరకు జరిగినటువంటి మ్యాచ్ లో ఈ టోర్నమెంట్ మొట్టమొదటి హాఫ్ సెంచరీ చేసి టీం గెలుపుకు కీలక పాత్ర పోషించాడు. ఇతనితో పాటు ఈ మ్యాచ్ లో గుగులోతు వెంకటేష్ బౌలింగ్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మ్యాచ్ గెలవడానికి తన వంతు కృషి చేశాడు. ఆటలో మంచి ప్రతిభ కనబరిచిన అజ్మీర బీమ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యాడు ప్రతిభ కనబరిచినందుకు అజ్మీర బీమ ,గుగులోత్ వెంకటేష్ ,కొర్ర బాలాజీ, భూక్యా శ్రీను క్రీడాకారులంతా అభినందించారు.

## మానవత్వం చాటుకున్న ఉపేందర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అన్నవరం గ్రామానికి చెందిన గోగుల ఉపేందర్ స్వతహాగా దినసరి కూలీగా పనిచేస్తుంటారు. ఇటీవలే గ్రామంలో వారు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్నారు. ఆ ఇంటి గృహప్రవేశం సందర్భంగా తను కూడా అనాథలకు ఏదైనా సేవ చేయాలని ఉద్దేశంతో ఖమ్మంలోని అన్నం సేవా ఫౌండేషన్ కు 50 కేజీల బియ్యం వితరణగా ఇచ్చి తన ఉదారత చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్యుత్, గోగుల ఉపేందర్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రూ.3.5 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అటవీ శాఖ అధికారులు




భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ ::: భద్రాచలం అటవీ శాఖలో అవినీతి వ్యవహారం బట్టబయలైంది. లంచం తీసుకుంటుండగా భద్రాచలం ఎఫ్‌డీవో సుజాత, చర్ల ఇన్‌చార్జ్ డీఆర్‌వో కృష్ణయ్యలను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటన జిల్లాలో సంచలనంగా మారింది. వివరాల్లోకి వెళితే.. భద్రాద్రి జిల్లా చర్ల మండలం పూసుగుప్ప ప్రాంతంలో రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనుల సమయంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కొన్ని చెట్లను తొలగించినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేయకుండా ఉండేందుకు భద్రాచలం ఎఫ్‌డీవో సుజాత బాధితుల నుంచి రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం బాధితుడి నుంచి మొదటి విడతగా రూ.3.5 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించారు. లంచం స్వీకరిస్తున్న సమయంలోనే సుజాతతో పాటు చర్ల అటవీ శాఖ ఇన్‌చార్జ్ అధికారి కృష్ణయ్యను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో భద్రాచలం అటవీ శాఖలో జరుగుతున్న అవినీతి వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

## గార్లఒడ్డు గ్రామాభివృద్ధి నా ధ్యేయం

### జిల్లాలో నే గార్ల ఒడ్డు ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను.

### పేదలంటే ప్రాణం. గార్ల ఒడ్డు గ్రామ సర్పంచ్ భూక్య నర్సి లాలూ నాయక్.



ఏన్కూర్, ( ఎమ్మెస్ గోపాలరావు ,నేటి శుభోదయ ప్రతినిధి) :::ఖమ్మం జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దటమే నా ధ్యేయం అని గార్ల ఒడ్డు గ్రామ సర్పంచి భూక్య నర్సి అన్నారు. ఇంటింటికి మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు అదే విధంగా సీసీ రోడ్డు ,డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసి సంయుక్తంగా ప్రజలకు అందుబాటులో పరిపాలన అందిస్తున్నామని , తాగునీరు సమస్య లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నట్లు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రతి పని వేగవంతంగా చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్ర పరుస్తూ వీధి, వీధిలో బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల నివారణకు చర్యలు చేపడుతున్నామని, ఎక్కడ ఏ సమస్య వచ్చినా సత్వరమే పరిష్కరిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. పరిపాలన విభాగాన్ని అందుబాటులో ఉంచారు. గతంలో ఆమె గ్రామ సర్పంచిగా ఎన్నో సేవలు చేసి మంచి ఆదరణ, అభిమానలు పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. ఆమెకు ,ఆమె భర్త మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలూ నాయక్ కు పేద ప్రజలు అంటే ఎంతో అభిమానం, గౌరవం అందుకే పేదలకు ఏ కష్టం వచ్చినా క్షణాల్లో పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నారు. భార్యా,భర్త లిద్దరు కు గ్రామ అభివృద్ధి ,ప్రజల యోగ క్షేమాలు వారి లక్ష్యం. ఎన్నిసార్లు గెలిచిన భార్య, భర్తలు ఇరువురి ది సాధారణ జీవితమే, ప్రజలతో కలిసి పోవడం పేద ప్రజలంటే ప్రాణం.

రాజకీయ గురువు శెట్టిపల్లి:

రాజకీయ రంగంలో ప్రవేశం చేసిన తర్వాత భార్య, భర్తల కు రాజకీయ గురువు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు అని చెప్పొచ్చు. ఎప్పటికప్పుడు ఆయన సలహాలు, సూచనలు పాటిస్తూ గ్రామానికి సమగ్రంగా అభివృద్ధి చేసి గార్ల ఒడ్డు గ్రామాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మా రాజకీయ గురువు అంటే శెట్టిపల్లి వెంకటేశ్వరరావు అని వెల్లడించారు.

## ఆసుపత్రుల్లో వైద్య సేవలతో పాటు పరిపాలనపైనా వైద్యులు దృష్టి పెట్టాలి




జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ పనితీరుపై సమీక్షించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నమోదవుతున్న రోజువారీ ఓపీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్న ప్రసవాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రుల్లో పనిచేయని యంత్రాలు ఏవైనా ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. అన్ని ఆసుపత్రుల్లో ఉన్న పరికరాల పనితీరుపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ లో భాగంగా ప్రతి పీహెచ్‌సీ స్థాయిలో అవసరమైన ల్యాబ్ పరీక్షా సామగ్రి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలో మెరుగైన అత్యవసర వైద్య సేవల కోసం అదనంగా ఒక 108 వాహనం, రెండు 102 వాహనాలు అవసరమని అధికారులు సమావేశంలో తెలిపారు. పాముకాటు నివారణ మందులు అన్ని పీహెచ్‌సీల్లో తగిన నిల్వలో ఉన్నాయని అధికారులు వివరించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న వైద్య వనరులు, వైద్యుల సంఖ్య, మెరుగుపర్చాల్సిన వైద్య సేవలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గర్భిణీ మహిళకు వంద శాతం ఏఎన్‌సీ నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ లక్ష్యాలను పూర్తిగా చేరుకోవాలని సూచించారు. ఆశా, ఏఎన్ఎం లకు స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించాలని, 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికల తల్లిదండ్రులను ప్రతి ఆశా కార్యకర్త స్వయంగా సంప్రదించి వ్యాక్సిన్ వేయించేలా చూడాలని ఆదేశించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ పనిచేయాలని, ఎన్‌సీడీతో పాటు ఇతర ఆరోగ్య సూచికలపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. వైద్యులు వైద్య సేవలతో పాటు



పరిపాలనా బాధ్యతలను కూడా సమర్థంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాపై ప్రజల అంచనాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని అందరూ సమిష్టిగా నెరవేర్చాలని తెలిపారు. వైద్యులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, ఆసుపత్రుల్లో అనవసర గందరగోళానికి తావులేకుండా చూడాలని సూచించారు. లిఒక వైద్యుడు డ్యూటీ ముగించేముందు మరో వైద్యుడు ఆసుపత్రికి చేరుకున్న తర్వాతే వెళ్లాలని, డాక్టర్ అందుబాటులో లేరు అనే పరిస్థితి ఎక్కడా రాకూడదని స్పష్టం చేశారు. ఆసుపత్రులకు అవసరమైన ప్రాథమిక ఫర్నిచర్ పూర్తిగా అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది రోగులతో ఓర్పుతో, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, కఠిన పదజాలం ఉపయోగించకుండా మృదువుగా మాట్లాడాలని సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఆసుపత్రుల్లో అవసరమైన మరమ్మతులు, ఫర్నిచర్‌కు సంబంధించిన అంచనాలను గురువారం నాటికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు వ్యయం లక్ష లోపు ఉండే విధంగా ప్రతిపాదనలు రూపొందిస్తే కోటేషన్ ద్వారా నేరుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టవచ్చని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, అదనపు డీఎంహెచ్ఓ చందు నాయక్, ఎన్‌సీడీ పీవో డాక్టర్ అరుణాదేవి, డీఐఓ డాక్టర్ పి. సంపత్, ఐడీఎస్పీ పీవో డాక్టర్ ఐ. మోత్యా, వైద్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహేశ్వరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్



( నేటి శుభోదయ మహేశ్వరం మే 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పిఏసిఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్ మాట్లాడుతూ :- వరి ధాన్యం క్వింటలుకు 'గ్రేడ్ 'ఎ' రకానికి రూ 2389/-, సాదారణ రకానికి రూ 2369/-, సన్న దాన్యానికి ప్రోత్సాహంగా ప్రభుత్వం క్వింటాలుకు రూ 500/- లు బోనస్ ఇవ్వనున్నట్టు చెప్పి ఎట్టి పరిస్థితుల్లో దళారులకు ధాన్యం అమ్మవద్దని అన్నారు, మొక్కజొన్న :- కందుకూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మాత్రమే కొనుగోలు చేస్తున్నారు కాబట్టి మహేశ్వరం మండల మొక్కజొన్న రైతులు అక్కడికి తీసుకు వెళ్లి విక్రయించాలని కోరారు.. అలాగే కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకొని రావల్సిన పత్రాలు :- ఆధార్ కార్డు మరియు జిల్లా కలెక్టర్ నియమించబడిన అధికారి ధృవీకరణ పత్రం, పట్టాదారు పాస్ పుస్తకము బ్యాంక్ ఖాతా నెంబర్, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ బ్యాంక్ పాస్ పుస్తకం కాపి జతచేయాలి..బ్యాంకులో ఖాతా పనిచేస్తున్నట్లుగా బ్యాంక్ అధికారులు నుండి ధృవీకరణ పత్రం తీసుకు రావాలన్నారు..ఈ కార్యక్రమంలోపి.ఏ.సి.ఎస్ డైరెక్టర్లు, కాడమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య, నాగుల సత్యనారాయణ , ఆవుల నర్సింహా, కొండూరి నర్సమ్మ, మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జొరల రమేష్ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్ పోతర్ల అంబయ్య యాదవ్ మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు, మంచే పవన్ యాదవ్, కటికల పరమేష్, ఆవులకాడి శ్రీశైలం, అయిల్ల రమేష్ గౌడ్ , చాంద్ పాషా, సీఈవో షఫీక్, అసిస్టెంట్ సీఈఓ ఐలయ్య, విజయేందర్, రాములు , బాబయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు..

## సదాశివపేట పట్టణంలో 16వ వార్డు గొల్ల కేరి లో వేసవికాలంలో వార్డ్ ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా రెండు బోర్లు వేయడం జరిగింది



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: ముందు సదాశివపేట పట్టణంలో 16వ వార్డు గొల్ల కేరి లో వేసవికాలంలో వార్డ్ ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తతో మున్సిపాలిటీ కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో తీర్మానం మేరకు 16 వార్డ్ లో కౌన్సిలర్ కొత్తగొల్ల లావణ్య చంద్రశేఖర్ రెండు బోరింగ్ లను వేయించడం జరిగింది. వార్డు కు సంబంధించిన ఏ సమస్య ఉన్న చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి మరియు ప్రజజ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ జగ్గారెడ్డి గారి సహకారంతో అలాగే మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ సహకారంతో సమస్యను పరిష్కరించుకుందాం. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక నాయకులు వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.లి జాగ్రత్తతో మున్సిపాలిటీ కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో తీర్మానం మేరకు 16 వార్డ్ లో కౌన్సిలర్ శ్రీమతి కొత్తగొల్ల లావణ్య చంద్రశేఖర్ రెండు బోరింగ్ లను వేయించడం జరిగింది. వార్డు కు సంబంధించిన ఏ సమస్య ఉన్న చైర్మన్ గౌరవనీయులు శ్రీమతి తూర్పు నిర్మల జగ్గారెడ్డి మరియు ప్రజజ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో అలాగే మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ గారి సహకారంతో సమస్యను పరిష్కరించుకుందాం. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక నాయకులు వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## జిల్లా పోలీసు వాహనాలకు

**వినియోగించిన విడిభాగాల బహిరంగ వేలం**

**ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొని విడిభాగాలను సొంతం చేసుకోవచ్చు.**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**



నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి: ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా, జిల్లా పోలీసు వాహనాలకు వినియోగించిన కాలం చెల్లిన విడిభాగాలను ఈ నెల 13వ తేదీన (13-05-2026) ఉదయం 11:00 గంటలకు జిల్లా పోలీసు ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో బహిరంగ వేలం వేయడం జరుగుతుందని తెలిపారు.కావున ఆసక్తి గలవారు ఈ వేలం పాటలో పాల్గొని వాహన విడిభాగాలను సొంతం చేసుకోవచ్చని అన్నారు.వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: సాయి తేజ -- 8179412752. నాగార్జున రెడ్డి -- 9440525162.వేలం పాటలో ఈ దిగువ తెలిపిన వస్తువులు కలవు:1. టైర్లు మరియు ట్యూబ్స్ 2. బ్యాటరీలు 3.ఇతర వాహన విడిభాగాలు

## వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: సదాశివపేట మండలం వేంటాపురం గ్రామంలో శ్రీ పద్మావతి గోదా సమేత అద్భుత వేంకటేశ్వర స్వామివారి చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ బ్రహ్మోత్సవాలకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ గారు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులతో కలిసి బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పోక్సో, అత్యాచార కేసులలో మహిళలు, బాలికల భద్రతకు "భరోసా" పెద్దపీట

భరోసా సెంటర్, సిబ్బంది సేవలు అభినందనీయం: జిల్లా ఎస్పీ

భరోసా 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా భరోసా కేంద్రంలో నిర్వహించిన వేడుకలకు హాజరైన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్.నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి: తేది: 07.05.2026 భరోసా 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., అదనపు ఎస్పీ శ్రీ చైతన్య రెడ్డి, ఐపీఎస్. హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాల నేపథ్యంలో వర్మ కమిటీ సిఫార్సుల ఆధారంగా, నిర్భయ ఘటన అనంతరం పోక్సో, అత్యాచార కేసులలో బాధిత మహిళలకు అన్ని రకాల సేవలను ఒకే వేదికపై అందించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా 2016 మే 7వ తేదీన ఆనాటి ఉమెన్ సేఫ్టీ వింగ్ డైరెక్టర్ స్వాతి లక్రా, ఐపీఎస్. ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో భరోసా కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.గత 10 సంవత్సరాలుగా పోక్సో, అత్యాచార కేసులలో బాధిత మహిళలు, బాలికల భద్రతకు పెద్దపీట వేస్తూ, ఫిర్యాదు నమోదు నుండి న్యాయస్థానంలో తుది తీర్పు వెలువడే వరకు మెడికో-లీగల్ సేవలు సహా అన్ని రకాల సేవలను ఒకే గొడుగు కింద అందిస్తూ, బాధిత మహిళల, ప్రజల మన్ననలు పొందుతూ తెలంగాణ భరోసా సేవలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఎస్పీ పేర్కొన్నారు.ప్రస్తుత ఉమెన్ సేఫ్టీ వింగ్ డైరెక్టర్ చారుసిన్హా ఐపీఎస్ ఆధ్వర్యంలో భరోసా సెంటర్‌లో శిక్షణ పొందిన సిబ్బంది బాధిత మహిళలను అక్కున చేర్చుకొని వారిలో ధైర్యాన్ని నింపుతూ, సమస్యలతో వచ్చిన వారికి నిష్ణాతులైన భరోసా సిబ్బందిచే కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు మెడికల్, లీగల్, కాంపెన్సేషన్ తదితర సేవలను ఒకే వేదికపై అందిస్తూ, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా సేవలందిస్తున్నారని సిబ్బంది సేవలను కొనియాడారు. అనంతరం అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. పోక్సో, అత్యాచార కేసులలో బాధితులు ఎక్కడికీ




వెళ్లాల్సిన అవసరం లేదని, చిన్న సమాచారం అందిన వెంటనే భరోసా సెంటర్ సిబ్బంది మీ చెంతకు చేరుకుని అన్ని రకాల సేవలను అందిస్తారని తెలిపారు. పోక్సో, మహిళలపై నేరాలను నియంత్రించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మీకు జరిగిన అన్యాయం గురించి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు నమోదు చేయాలని, న్యాయస్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరాలకు పాల్పడేందుకు వెనకడుగు వేస్తారని అన్నారు.

**సంగారెడ్డి జిల్లా భరోసా సేవలు:**

పోక్సో కేసులు -- 688
అత్యాచార కేసులు -- 85
కిడ్నాప్ కేసులు -- 162
మొత్తం కేసులు -- 935
నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు -- 175
హోమ్ విజిట్స్ -- 249
వైద్య పరీక్షలు -- 531

మిషన్ వాత్సల్య స్కాలర్‌షిప్ ద్వారా 24 మంది లబ్ధిదారులకు రూ. 6,40,000/- అందజేయడం జరిగింది.

పరిహారం పొందిన మొత్తం బాధితులు -- 468 మంది
మొత్తం పరిహారం -- రూ. 1,83,42,500/-

ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యయ్య గౌడ్, టౌన్ ఇన్స్పెక్టర్ రాము నాయుడు, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ పూలబాయ్, భరోసా కోఆర్డినేటర్ దేవలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వంశపారంపర్య క్యాన్సర్లలకు సోమాజిగూడ యశోద హాస్పిటల్ హైదరాబాద్ లో టార్గెటెడ్ థెరపీ

**-- ఇమ్యునోథెరపీ వంటి చికిత్స అందుబాటులో**

**- ఆంకాలజిస్ట్ హెమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ హరీష్ కంచర్ల**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ లో కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్, హెమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ హరీష్ కంచర్ల మాట్లాడుతూ ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగుల తీరులో మనం ఒక గణనీయమైన మార్పును చూస్తున్నాము . పొగత్రాగనివారు, యువకులు అధిక సంఖ్యలో ఈ వ్యాధి బారిన పడుతున్నారు . జన్యుపరమైన కారకాలు ముఖ్యంగా వంశపారంపర్య క్యాన్సర్లలో కీలక పాత్ర పోషిస్తాయి . ఎన్.జి.ఎస్, పీసీర్ వంటి అధునాతన రోగ నిర్ధారణ పద్ధతులు , అలాగే టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీ వంటి చికిత్సల రాకతో మనం ఇప్పుడు మరింత వ్యక్తిగతీకరించిన ప్రభావవంతమైన చికిత్సా విధానాలను అందించగలుగుతున్నాము . ముఖ్యంగా సాధారణ రక్త పరీక్షల ద్వారా ముందస్తుగా స్క్రీనింగ్ చేయడం వల్ల , లక్షణాలు కనిపించక ముందే ప్రమాదంలో ఉన్న వ్యక్తులను గుర్తించవచ్చు . తద్వారా చికిత్స ఫలితాలు గణనీయంగా మెరుగుపడతాయి అని అన్నారు . అధునాతన ఊపిరితిత్తుల క్యాన్సర్ కు చికిత్సా విధానాలు సాంప్రదాయ కీమోథెరపీని దాటి అభివృద్ధి చెందాయి . నేడు టార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీ అనేవి మనుగడ రేట్లను జీవన నాణ్యతను మెరుగుపరచడం ద్వారా రోగులకు కొత్త ఆశను అందిస్తున్నాయి . టార్గెటెడ్ థెరపీ నిర్దిష్ట జన్యు ఉత్పరివర్తనాలపై దృష్టి సారిస్తుంది . అయితే ఇమ్యునోథెరపీ క్యాన్సర్ కణాలతో మరింత సమర్థవంతంగా పోరాడటానికి శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది . ఒకప్పుడు సాంప్రదాయ చికిత్సా పద్ధతులు పరిమితంగా ఉన్న అధునాతన దశలలో ఈ చికిత్సలు ప్రత్యేకంగా మన సోమాజిగూడ యశోద హాస్పిటల్ హైదరాబాద్ లో అందుబాటులో ఉన్నాయి అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు , నాగార్జున , బాల కృష్ణ పాల్గొన్నారు .

## కొత్తూరు వై జంక్షన్ వద్ద భారీగా నిలిచిపోయిన వాహనాలు

**తిరుపతి నుంచి ఢిల్లీ వెళ్తున్న మామిడి పండ్ల లారీ బోల్తా**






షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 07:తిరుపతి నుంచి ఢిల్లీకి మామిడి కాయల లోడుతో వెళ్తున్న ఒక లారీ జాతీయ రహదారిపై ప్రమాదానికి గురైంది. కొత్తూరు వై జంక్షన్ సమీపంలో అదుపు తప్పిన ఈ లారీ ఒక్కసారిగా బోల్తా పడటంతో, అందులోని వేల సంఖ్యలో మామిడి కాయలు మరియు ప్లాస్టిక్ క్రేట్లు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి.

ఈ ఘోర ప్రమాదంలో లారీ క్యాబిన్ కొంతమేర దెబ్బతిన్నప్పటికీ, డ్రైవర్ మరియు క్లీనర్ స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో వాహనాల రద్దీ తక్కువగా ఉండటంతో పెద్ద ముప్పు తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

అయితే, రోడ్డు పొడవునా మామిడి కాయలు పడిపోవడంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సుమారు గంట పాటు ట్రాఫిక్‌కు స్వల్ప అంతరాయం కలిగింది. మితిమీరిన వేగం లేదా డ్రైవర్ నిద్రమత్తే ఈ ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు.

పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదం కారణంగా లారీ యజమానికి భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**వెల్జర్ల రైతు వేదికలో వ్యవసాయ క్షే త్రాలు - సౌర విద్యుత్ పై అవగాహన సదస్సు**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 07:తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వెల్ జర్ల రైతు వేదికలో వ్యవసాయ క్షే త్రాలు - సౌర విద్యుత్ పై అవగాహన సదస్సులో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమం గురించి వివరించారు ఈ కార్యక్రమంలో విద్యుత్ డీఈ శ్యామ్ సుందర్ రెడ్డి, వ్యవసాయ ఏడీఏ రమాదేవి, వ్యవసాయ అధికారి నిశంత్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, వెల్ జర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ , కొండన్నగూడ గ్రామ సర్పంచ్ అనురాధ , రాయికల్ గ్రామ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్, మెల్లగుడ గ్రామ సర్పంచ్ మంగ రవి నాయక్, వెంకన్న గూడ గ్రామ సర్పంచ్ శకుంతల ఆనంద్ , బుచ్చి గూడ గ్రామ సర్పంచ్ మల్లేష్ గౌడ్, లింగారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ ఎంసి రాజు, దుసకల్ గ్రామ సర్పంచ్ జ్యోతిర్మయి అంజి, రాస్ మల్లగుడ సర్పంచ్ శివ రాములు,ఉప సర్పంచ్ లు లింగారెడ్డి గూడ అశోక్ ,దొడల వెంకటేష్ యాదవ్ , నర్సింహులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాదయ్య,కాంగ్రెస్ పార్టీ నేతలు జాంగారి జంగయ్య, జాంగారి రవి, కటి కెల తిరుపతి యాదవ్ ,అనిమి గణేష్ గౌడ్, కావాలి కెవిఎం, దాస్య నాయక్ , సక్రు నాయక్,తుప్పరి శేఖర్, దేవగిరి కృష్ణ, ఈరమోనీ రాజు,మట్ట వెంకటేష్ ,కావాలి బాల నర్సింహులు , మందడి ముఖుంద గౌడ్, రఘు నాయక్ ,దొడ్డి రామదాసు, దొడ్డి రవీందర్,తుప్పారి రమేష్, తుప్పారి వెంకటయ్య, ఎర్ర పెంటయ్య, మహిపాల్ రెడ్డి, దోడల శ్రీనివాస్ యాదవ్, వట్టెల మహేష్ యాదవ్, శివ రాజు పల్లటి ప్రవీణ్, వెంకటేష్ యాదయ్య,దొడల రఘుపతి యాదవ్, చంద్ర శేఖర్, బాల కిష్టయ్య, ఇప్పలపల్లి దర్శన్, మహిపాల్ రెడ్డి, అంజయ్య, కుమ్మరి శ్రీను, ఏఈ వినోద, లైన్ మెన్ శ్రీను, ఏఈవోస్ గోవర్ధన్, వెల్ జర్ల గ్రామ వార్డు సభ్యులు వెంకటయ్య నాయక్, కావాలి లక్ష్మయ్య, దొడ్డి లక్ష్మి రవీందర్, వట్టెల ప్రవలిక మహేష్ యాదవ్, టీ.రమేష్, చందర్ నాయక్ , దేవేందర్, తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ చే సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



నేటి శుభోదయ:హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ కి చెందిన చిర్రా సాంబయ్య కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సి ఎం ఆర్ ఎఫ్ ఎల్ వో సి ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరి అయినవి అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని పి ఎ సి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జంగయ్య యాదవ్, కాశినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ రైతు వేదికలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**సౌర విద్యుత్‌తో రైతులకు ఆర్థిక లాభాలు -- అధికారులు అవగాహన**



బోనకల్, మే 07 :: బోనకల్ మండలంలోని బోనకల్ రైతు వేదికలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా "వ్యవసాయ క్షేత్రాలు -- సౌర విద్యుత్ కేంద్రాలు" అంశంపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రైతులకు సౌర విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అధికారులు వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధిర ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు మాట్లాడుతూ, సోలార్ ప్రాజెక్టుల ద్వారా రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం ఖమ్మం విద్యుత్ శాఖ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాస చారి




రైతులకు విద్యుత్ శాఖ అమలు చేస్తున్న పథకాలపై విపులంగా వివరించారు. సౌర విద్యుత్ వినియోగం, విద్యుత్ ఆదా, పర్యావరణ పరిరక్షణలో సోలార్ వ్యవస్థల ప్రాధాన్యతను వివరించారు. అలాగే గృహజ్యోతి, పీఎం కుసుమ్, పీఎం సూర్య ఘర్ వంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా లభించే ప్రయోజనాలను రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీతానగరం సర్పంచ్ బిక్షయ్య, గోవిందాపురం సర్పంచ్ ఇస్రం కరుణ, బోనకల్ మండల వ్యవసాయ అధికారి వినయ్, విద్యుత్ శాఖ ఏడిఇ ఆనంద్ కుమార్, విద్యుత్ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. రైతులు కార్యక్రమంపై ఆసక్తి కనబరిచి పలు సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు.

## కొత్తూరు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా

**సిడిఎంఏ జాయింట్ డైరెక్టర్ పి.శ్రీధర్..**

**నేటితో ముగిసిన పాలకవర్గం పదవీకాలం..రాష్ట్రంలో గ్రేటర్ వరంగల్, ఖమ్మం కార్పొరేషన్ తోపాటు నాలుగు మునిసిపాలిటీల్లో ప్రత్యేక అధికారుల పాలన**






షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 07 :తెలంగాణ రాష్ట్రంలో గ్రేటర్ వరంగల్, ఖమ్మం కార్పొరేషన్, సిద్దిపేట, అచ్చంపేట, జడ్చర్ల, నకిరేకల్, కొత్తూరు మున్సిపాలిటీల పాలకవర్గం పదవీకాలం నేటితో ముగిసింది. దీంతో కమిషనర్ అండ్ డైరెక్టర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి టీకే శ్రీదేవి (ఐఏఎస్) ప్రత్యేక అధికారులను నియమించింది. కొత్తూరు మున్సిపాలిటీకి సిడిఏంఏ జాయింట్ డైరెక్టర్ పి.శ్రీధర్ ను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీటికి ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఈ మున్సిపాలిటీలు కొనసాగుతాయి.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి జెకెసి ట్రస్ట్ చైర్మన్ ఆసరా




చింతూరు, నేటి శుభోదయ ::: చింతూరు గ్రామానికి చెందిన శెట్టి రమేష్ ఇల్లు ఇటీవల ప్రమాదవశాత్తు కూలిపోయింది. కట్టు బట్టలతో బాధితులు రోడ్డున పడ్డారు. ఈ విషయాన్ని గ్రామ పెద్దలు జెకెసి ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ దృష్టికి తీసుకువెళ్లారు. శెట్టి రమేష్ బాధిత కుటుంబానికి జమాల్ ఖాన్ ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంట్ రేకులు ఇనుప పైపులను బాధిత కుటుంబానికి గురువారం నాడు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సల్మాన్ రాజు,శీలం తమ్మయ్య,ట్రస్ట్ సభ్యులు అబ్రారుల్హక్ ,సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ హోర్డింగ్ పై పిర్యాదు చేస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారు

**విజయ్ కుమార్ రెడ్డి**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ :ట్విట్టర్ లో ఇల్లీగల్ హోర్డింగ్స్ పెడుతున్నారని పిర్యాదు చేస్తే చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎన్ఆర్ ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ విజయ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేసాడు. ఈ సందర్భంగా గురువారం రోజు కొండాపూర్ డివిజన్ లోని రాఘవేంద్ర కాలనీలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాదాపూర్ లో ఇల్లీగల్ హోర్డింగ్స్ ఉన్నాయని తాను ట్విట్టర్ లో పిర్యాదు చేసానన్నారు. శోభ రెడ్డి అనే మహిళ తనకు ఫోన్ చేసి, నా హోర్డింగ్స్‌పై ఎందుకు కంప్లైంట్ చేశావు" అంటూ బెదిరింపులకు పాల్పడిందనీ ఆరోపించారు. గతంలో తనపై లోకాయుక్తలో కూడా ఫిర్యాదు చేశానని ఆమె వాదించినట్లు చెప్పారు. సైబరాబాద్ మున్సిపల్ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు కాపీని ట్విట్టర్‌లో పోస్టు చేసిన తర్వాత, తనను బంజారాహిల్స్‌కు పిలిపించి బెదిరించారని ఆయన తెలిపారు.అక్కడ రాజు అనే వ్యక్తి "నీకు బతకాలనుందా లేదా" అంటూ హెచ్చరించాడని,తన వెనుక పెద్ద పెద్ద వ్యక్తులు ఉన్నారని రాజు బెదిరింపులకు దిగినట్లు పేర్కొన్నారు.ఇదే సమయంలో అక్కడికి వచ్చిన శోభ రెడ్డి, "ఈయనను వెంటనే కారులో ఎక్కించండి" అంటూ గట్టిగా మాట్లాడిందని, పరిస్థితి అనుమానాస్పదంగా మారడంతో తాను వెంటనే అక్కడి నుంచి కారులో వెళ్లిపోయినట్లు తెలిపారు. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తాము కూడా ఫిర్యాదు చేయగా ఆమెపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.అక్రమ హోర్డింగ్స్ వ్యవహారానికి రాజు అనే వ్యక్తే సూత్రధారి అని, తనకు కొంతమంది మంత్రుల అండదండలు ఉన్నాయని అతడు చెప్పుకున్నట్లు ఆరోపించారు. ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ పేరు తాను ఎక్కడా ప్రస్తావించలేదని, కావాలనే కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విజయకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో రాజ్ కుమార్, కిషోర్ తదితరులపై కేసులు పెట్టి ఒత్తిడికి గురి చేశారని కూడా ఆరోపించారు. ఇపుడు నన్ను చంపేస్తా అని బెదిరిస్తూ భయ బ్రాంతులకి గురి చేస్తూన్నారని ఈ విషమం పై అధికారులు స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# డిమాండ్ ఉన్న, లాభదాయకమైన పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి, మే 07:-ప్రస్తుత మారుతున్న వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా రైతులు డిమాండ్ ఉన్న, లాభదాయకమైన పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 4 నుంచి నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా కేంద్రం సమీపంలోని పోతిరెడ్డిపల్లి రైతు వేదికలో వ్యవసాయ, విద్యుత్, రెడ్‌కో శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు తమ భూములకు అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకుని సాగు చేస్తే అధిక దిగుబడులతో పాటు మెరుగైన లాభాలు పొందవచ్చన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మార్కెట్ అవసరాలు, కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై రైతులు అవగాహన పెంపొందించుకుని పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయం చేయాలని సూచించారు.వ్యవసాయంలో పంటల సాగుతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తులపై కూడా రైతులు దృష్టి పెట్టాలని చెప్పారు. వ్యవసాయంలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పీఎం కుసుమ్ కాంపోనెంట్ పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని రైతులు నిరంతర ఆదాయం పొందేలా ముందుకు రావాలని సూచించారు. సహజ వనరులను సమర్థంగా వినియోగించుకునే దిశగా రైతులు అడుగులు వేయాలన్నారు.

అదేవిధంగా ఆయిల్ పామ్ సాగు మంచి లాభదాయకమైన పంట అని, భూమి, బోరు సౌకర్యం ఉంటే సరిపోతుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం 90 శాతం వరకు సబ్సిడీ అందిస్తున్నందున రైతులు ఈ పంట సాగుపై దృష్టి సారించాలని కోరారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా పలు వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. వ్యవసాయానికి సంబంధించి రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా కొంతమంది రైతులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. ఏ పంటలు సాగు చేస్తున్నారని, ఎన్ని ఎకరాలు ఉంది, బోరు సౌకర్యం ఉందా అని ఆరా తీశారు. ఐదు ఎకరాల్లో వరి సాగు చేస్తున్నట్లు రైతు తెలుపగా, లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.జహీరాబాద్, సదాశివపేట, వట్‌పల్లి ప్రాంతాల్లో జొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కొందరు రైతులు కోరగా, ఆ దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

అనంతరం రైతులకు సబ్సిడీపై అందజేస్తున్న డ్రోన్లు, కట్టర్లు, స్ప్రేయర్లు తదితర వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల వినియోగంపై వ్యవసాయ శాఖ అధికారులు ప్రదర్శన నిర్వహించారు. విద్యుత్ శాఖ అధికారులు రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం తీసుకుంటున్న చర్యలు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల వద్ద పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రెడ్‌కో, వ్యవసాయ శాఖ అధికారులు పీఎం కుసుమ్ కాంపోనెంట్ పథకం గురించి , ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్, రెడ్‌కో, వ్యవసాయ శాఖ అధికారులు, ఏవోలు, ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పార్కు.. రోడ్డు .. తగ్గేదేలే.. దేన్నీ వదల్లే..

**డ్రీమ్ ల్యాండ్ కాలనీలో పార్కు స్థలం కబ్జా..**

**33 ఫీట్ల రోడ్డు స్థలానికి ఎసరు..!**

**ఇదిగో ప్రైవేటు పాఠశాల మదర్ తెరిసా నిర్వాహకుల ఘనత.యధేచ్చగా మొదలైన నిర్మాణాలు..**

**హైడ్రాను సంప్రదించనున్న కాలనీవాసులు..**

**మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు..**

**నిర్మాణ పనులు నిలిపివేసిన కమిషనర్ సునీతారెడ్డి**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 07 :కాలనీవాసులకు ఉపయోగపడే పార్కు స్థలం.. అయితేనేమి.. ప్రయాణికులకు ఉపయోగపడే రహదారి స్థలం.. అయినా సరే.. ఖాళీగా స్థలం కనిపిస్తే చాలు.. కబ్జా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టున్నారు.. అడ్డంగా ఆక్రమించడమే కాకుండా నిర్మాణాలు కూడా మొదలుపెట్టారు.. దీనితో ఈ అడ్డగోలు అక్రమణను అడ్డుకునేందుకు కాలనీవాసులు యుద్ధం మొదలుపెట్టారు.. షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో డ్రీమ్ ల్యాండ్ కాలనీ పార్కు స్థలం, అదేవిధంగా 33 ఫీట్ల ప్రభుత్వ రోడ్డు కబ్జా అయిన వైనం ఇది. ఇదే ప్రాంతంలో ఉండే మదర్ తెరిసా ప్రైవేటు పాఠశాల నిర్వాహకుల ఆక్రమణ పర్వం ఇది. పూర్తి వివరాల్లోకి వెళితే..

### ఇదీ దారుణం..

షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో డ్రీమ్ ల్యాండ్ కాలనీ పార్కు ఉంది. ఇక్కడే మదర్ తెరిసా స్కూలు, మధ్యలో 33 ఫీట్ల రహదారి ఉన్నాయి. సర్వేనెంబర్ 167/పి లో ఉన్న రెండు పార్కు స్థలాలలో ఒకటి మదర్ తెరిసా స్కూల్ ముందు ఉంది. ఇక్కడ ఇటీవల నిర్మాణం ప్రారంభించారు. మున్సిపాలిటీకి సంబంధించిన స్థలంలో ఎవరు కూడా ఇక్కడ లేకపోవడంతో అసలు ఈ నిర్మాణం ఎవరు జరుపుతున్నారు అన్నదానిపై కాలనీవాసులు ఆరా తీశారు. దీనితో ప్రైవేటు పాఠశాల నిర్వాహకులే ఈ దారుణానికి పాల్పడుతున్నట్లు కాలనీవాసులకు అర్థమైంది. ఈ నిర్మాణాలు అడ్డుకోవాలని కోరినప్పటికీ నిర్వాహకులు యధావిధిగా వాటిని కొనసాగిస్తుండడంతో కాలనీవాసులు మోహన్ రెడ్డి, శిల్ప, నరసింహారెడ్డి, గడ్డం నరసింహారెడ్డి, భీమా నాయక్, శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి షాద్ నగర్ మున్సిపాలిటీ కమిషనర్ సునీత రెడ్డికు ఫిర్యాదు చేశారు. దీనితో స్పందించిన మున్సిపల్ కమిషనర్ వెంటనే అక్కడ పనులు నిలిపివేశారు.


### ఫిర్యాదు ఇలా..

మున్సిపాలిటీలోని 6వ వార్డులో ఉన్న పార్కు స్థలాన్ని ఆక్రమించి అనధికార నిర్మాణం చేపట్టడంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కమిషనర్ కు ఇచ్చిన ఫిర్యాదు పత్రంలో కోరారు. ప్రజల ఉపయోగం కోసం ఉన్న పార్కు, రహదారులు, లేఔట్ ప్లాన్ ఆధారంగా ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేశామని, కానీ పార్కు వెళితే సదరు మదర్ తెరిసా పాఠశాల నిర్వాహకులు దీనిని ఆక్రమిస్తున్న వ్యవహారం తమ దృష్టికి వచ్చి ఆందోళన కలిగిస్తుందని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఆమోదించబడిన లేఅవుట్ సరిహద్దులను సరిగ్గా పాటించకుండా పార్కు చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతుందన్నారు. కాలనీకి చెందిన కాంగ్రెస్ నేత పి. శ్రీశైలం గౌడ్ ఇంటిముందు 12 అడుగుల మేరకు ఖాళీ స్థలం ఉందని, ప్రహరీ మాత్రం స్థలానికి అనుగుణంగా నిర్మించకపోవడం వల్ల అవకతవకలు ఉన్నట్లు తమకు అనుమానం ఉందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో పది అడుగుల వెడల్పు గల గేటును ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు ఉన్నాయని, దీనివల్ల ఈ ప్రాంతంలో పార్కు స్థలం దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఇక్కడ నియంత్రిత గేటును ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి పార్కు స్థలాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. పార్కు సరిహద్దులను లేఅవుట్ ప్రకారం నిర్ధారించుకోవాలని కోరారు. ప్రజా వినియోగ స్థలాన్ని పరిరక్షించి నివాసితుల హక్కులను కాపాడాలని కాలనీవాసులు కోరారు. హైడ్రాను సంప్రదించనున్న కాలనీవాసులు తెలిపారు.దీనిపై తగిన చర్యలు తీసుకొని పార్కు స్థలాన్ని పరిరక్షిస్తామని మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి వెల్లడించారు..



## జనాభా గణనకు సహకరించండి,అభివృద్ధికి తోడ్పడండి

**తాసిల్దార్ సయ్యద్ హుస్సేన్**



చింతూరు, నేటి శుభోదయ ::: జనాభా గణనకు సహకరించి దేశాభివృద్ధికి తోడ్పడాలని చింతూరు తహసిల్దార్ సయ్యద్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు.భారత ప్రభుత్వం వ్యాప్తంగా దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2027 జనాభా గణన లో భాగంగా మొదటి విడత ఇండ్ల జాబితా తయారీ మే 1 నుండి మే 30 వరకు నిర్వహించబడుతోంది.ఈ సర్వే లో భాగంగా ప్రజలు ఇంటి యొక్క స్థితిగతుల వివరాల నమోదు జరుగును. తమ ఇంటికి వచ్చే గణన అధికారులకు మీ కుటుంబ వివరాలను ఖచ్చితంగా తెలియ చేయాలన్నారు. అందించే సమాచారం అత్యంత గోప్యంగా ఉంచబడుతుందని, ఇది ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పనకు ఎంతో కీలకమన్నారు . జనాభా గణనలో అందించే వివరాల వల్ల కుటుంబాలకు అందుతున్న ప్రభుత్వ పథకాలకు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు .మొదటిసారిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతున్న ఈ జనగణనలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు . వివరాలు - దేశ ప్రగతికి మెట్లు, కావున ప్రభుత్వ అధికారులకు సహకరించాలని , వివరాలు ఇవ్వడం వల్ల దేశాభివృద్ధికి తోడ్పడి నట్లవుతుందని తాసిల్దార్ పేర్కొన్నారు.

## తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

**నరేంద్రమోదీ గారి సభను విజయవంతం చేద్దాం**

**బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 07:ఈ నెల 10 వ తేదీన హైదరాబాద్ పేరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న బహిరంగ సభ కు ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ గారు వస్తున్న సందర్భంగా ఫరూఖ్ నగర్ మండలం కందివనం గ్రామంలో మండల అధ్యక్షులు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై పోస్టర్ విడుదల చేయడం జరిగింది.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు.ఈ నెల 10 వ తేదీన ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారు హైదరాబాద్ పేరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు సందీప్, అజయ్, ఆంజనేయులు, ప్రశాంత్, శివ, నవీన్, గణేష్, జశ్వంత్, తదితరులు పాల్గొన్నారు..

## పట్టుదల,క్రమశిక్షణ కలిగి ఉంటే ఉన్నత శిఖరాలను సులభంగా అధిగమించవచ్చు

**టెన్త్,ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి మార్కులు సాధించిన జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది పిల్లలను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




కొత్తగూడెం, నేటి శుభోదయ ::: ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి మంచి మార్కులు సాధించిన జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది పిల్లలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మొత్తం 63 మంది పోలీస్ సిబ్బంది పిల్లలు,వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.ముందుగా మంచి మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులు కొంతమంది తమ తల్లీదండ్రుల కష్టాన్ని,భవిష్యత్తులో తాము సాధించాలనుకుంటున్న లక్ష్యాలను వివరిస్తూ ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకుగాను ఎస్పీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో అహర్నిశలు కష్టపడుతూ ప్రజలకు సేవలు అందిస్తూ తమ పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడుతున్న తల్లిదండ్రులు కష్టాన్ని గుర్తించాలని పిల్లలకు సూచించారు. పట్టుదల,క్రమశిక్షణ,ఆత్మ స్థైర్యం ఉంటే ఎలాంటి కష్టమైన లక్ష్యాన్నైనా సులభంగా సాధించవచ్చని అన్నారు.జీవితంలో ఎల్లప్పుడూ పాఠాలను నేర్చుకుంటూనే ఉండాలని, ప్రతి రోజు ఏదో ఒక కొత్త విషయాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ ఉండాలని తెలిపారు.మంచి స్నేహితులను ఏర్పాటు చేసుకొని,దురలవాట్లకు దూరంగా ఉంటూ ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలకు చేరుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పోలీస్ కుటుంబంలో పుట్టి పెరిగిన ఎస్పీ బాల్యం నుండి ఐపిఎస్ సాధించే వరకు తన గత స్మృతులను వారితో పంచుకున్నారు.అనంతరం మంచి మార్కులు సాధించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు కుటుంబంలోని విద్యార్థినీ,విద్యార్థులకు ఎస్పీ ప్రశంసా పత్రాలతో పాటు మెమొంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు,వన్టౌన్ సీఐ కరుణాకర్,త్రీటౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి,ఎంటిఓ సుధాకర్, హోంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్ఐ నరసింహారావు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సుడా చైర్మన్ గా పువ్వాళ్ళ నియామకం పట్ల కాంగ్రెస్ నాయకుల హర్షం



ఏన్కూర్, నేటి శుభోదయ::సుడా చైర్మన్ గా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఏన్కూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పువ్వాళ్ళ నియమకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఏన్కూరు మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చి రామ్ నాయక్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పువ్వాళ్ళ నియామకం మంచి పరిణామం అని, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అందరికీ అన్ని వర్గాల నాయకులకు పదవులు వస్తాయని అనటానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం అని అన్నారు. రాజకీయాలలో కాకుండా, అభివృద్ధి రంగంలో కీలక మలుపు అవుతుందని సమస్యల పట్ల, ప్రజల పట్ల నిబద్ధత కలిగిన నాయకుడిగా ఆయన ఇప్పటికే ఎంతో పేరు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాను ముగ్గురు మంత్రులు అభివృద్ధి పథంలో నడిపిస్తూ, కాంగ్రెస్ పార్టీలోని ప్రతీ కార్యకర్తకు తగిన న్యాయం జరుగుతుందని అనటానికి ఇదొక నిదర్శనమని తెలిపారు. ఖమ్మం జిల్లా మరింత అభివృద్ధి పదంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దుర్గాప్రసాద్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మేడ ధర్మారావు, ఓబీసీ మండల నాయకులు మొగిలి నాగరాజు, తాళ్లూరి నవీన్, లెనిన్, పంతగాని నరేష్, చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల సన్నద్ధతపై మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 07 నేటి శుభోదయ :ప్రకృతి విపత్తులు,వరదలు సంభవించిన సమయాలలో చేపట్టాల్సిన తక్షణ చర్యలపై అవగాహనతో పాటు సన్నద్ధతను మరింత పెంపొందించేందుకు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సహకారంతో ఈ నెల 18న జిల్లా స్థాయిలో ప్రయోగాత్మకంగా నిర్వహించనున్న మాక్ ఎక్సర్ సైజ్ ను పకడ్బందీగా నిర్వహించాలని ఉన్నతాధికారులు సూచించారు.మాక్ ఎక్సర్ సైజ్ కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై గురువారం ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా,నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.మాక్ డ్రిల్ నిర్వహణకు నిర్ణీత ప్రణాళిక,ఆయా శాఖల బాధ్యతలు,అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే చేపట్టాల్సిన తక్షణ చర్యలు,సమన్వయం,సమాచార వ్యవస్థ,అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు.మాక్ డ్రిల్‌ను ఈ నెల 18న నిర్వహించాలని సూచించారు.విపత్తులు,వరదలు,ఊహించని రీతిలో ప్రమాదాలు జరిగిన సమయంలో ఎలా స్పందించాలి,ఆస్తి,ప్రాణనష్టం నివారించేందుకు ఏవిధమైన చర్యలు తీసుకోవాలి,వివిధ శాఖల మధ్య సమన్వయం ఎలా ఉండాలి అనే అంశాలపై ఈ మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా ప్రయోగాత్మకంగా



అవగాహన కలుగుతుందని,విపత్తులను ఎదుర్కొనే విషయంలో సన్నద్ధత ఏ మేరకు కలిగి ఉన్నామనేది అవగతం అవుతుందని అన్నారు.గతేడాది భారీ వర్షాలు కురిసిన సందర్భంగా ఆయా జిల్లాలలో పలు గ్రామాలు వరద ప్రభావానికి లోనయ్యాయని గుర్తు చేశారు.భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు మళ్లీ ఏర్పడితే వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని,ముంపు ప్రాంతాల ప్రజలను కాపాడడం,సురక్షిత ప్రాంతాలకు తరలించి,పక్కాగా సహాయక చర్యలు చేపట్టేందుకు మాక్ ఎక్సర్ సైజ్ దోహదపడుతుందని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకొని మాక్ ఎక్సర్ సైజ్ ను పకడ్బందీగా,విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని సూచించారు.కాగా మాక్ ఎక్సర్ సైజ్ ను ప్రయోగాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని,ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ రాజేంద్ర కుమార్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 26 సంవత్సరానికి ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల తనిఖీ బృందాలతో సమీక్ష



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 07 నేటి శుభోదయ:గత సంవత్సరం అనగా 2025- 26 సంవత్సరానికి ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల తనిఖీ బృందాలతో సమీక్ష సమావేశంను గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠి తన ఛాంబర్ నందు ఏర్పాటు చేశారు.ఇట్టి సమీక్ష సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్,ఏఎంఓ బాలకృష్ణ,ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల 10 బృందాల సభ్యులు హాజరైనారు.వచ్చే విద్యా సంవత్సరం నుండి ఈ తనిఖీ బృందాలను ఎప్పుడో టి నుండే ప్రారంభించాలని,జిల్లాలోని అన్ని పాఠశాలల పనితీరుపై తనిఖీ బృంద సభ్యులతో వివిధ అంశాలపై చర్చించారు.గత సంవత్సరం జరిగిన జిల్లా స్థాయి తనిఖీ నివేదికను



క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఉన్నటువంటి అంశాలను 10 బృందాల యొక్క నోడల్ ఆఫీసర్లతో,వివిధ విషయ నిపుణులతో కూలంకుషంగా చర్చించి వారు తెలియజేసిన సమాచారాన్ని సేకరించారు.వచ్చే విద్యా సంవత్సరం ఎక్కువ పాఠశాలలను తనిఖీ చేసే విధంగా ప్రణాళిక చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# నూతన క్రికెట్ స్టేడియాల నిర్మాణాలకై ఎంపీ ఆర్ ఆర్ ఆర్ ప్రత్యేక చొరవ

**ఎండను సైతం లెక్కచేయకుండా స్టేడియం స్థల పరిశీలనలో ఎంపీ రామసహాయం**

**– రఘునాథపాలెం మండలం జింకల తండా, ఖమ్మం రూరల్ తల్లంపాడు వద్ద స్వయంగా గుట్టల పైకి ఎక్కి స్థలాల పరిశీలన పట్ల క్రికెట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్ హర్షం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర సమీపంలో క్రికెట్ స్టేడియంల నిర్మాణానికి కావాల్సిన సాధ్యాసాధ్యాలపై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి, పెరిగిన ఎండలను సైతం లెక్కచేయకుండా క్రీడాకారుల క్రీడాభ్యున్నతి కోసం శ్రమిస్తూ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సూచన మేరకు కృషి చేస్తున్న ఎంపీ గ్రామసహాయం రఘురామిరెడ్డి కు క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు క్రికెట్ నిర్వహకులు మహమ్మద్ మతీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గురువారం ఖమ్మం ఎంపీ ఆర్ ఆర్ ఆర్ రఘునాథపాలెం మండలం జింకల తండా సమీపంలో గుట్టల ప్రాంతం, ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు వద్ద హైవే వెంట ఉన్న కొండల ప్రాంతాలలో గల స్థలాల పరిశీలనకు సుడిగాలి పర్యటన చేశారు. స్టేడియం నిర్మాణానికి అనువైన స్థలం కోసం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన జరపడం హర్షణీయ మన్నారు.40 డిగ్రీలకు పైన ఉష్ణోగ్రతలు ఉన్నప్పటికీ ఎండలకు ఎండలను సైతం లెక్కచేయకుండా క్రీడాకారుల కోసం క్రీడా హబ్ గా ఖమ్మం జిల్లా తీర్చిదిద్దేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి చేస్తున్న కృషి ఆనిర్వచనీయమని అందుకు క్రీడాకారులు, ప్రైవేటు క్రీడా సంఘాల



నిర్వాహకులు సీనియర్ క్రికెట్ క్రీడాకారులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారని మహమ్మద్ మతిన్ పేర్కొన్నారు. క్రీడలలో అత్యంత ప్రధానమైన క్రికెట్ క్రీడ పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి ల కృషికి నిదర్శనమే ఖమ్మం జిల్లాలో నిర్మాణంలో ఉన్న మైదానాలు నిర్మాణానికి సిద్ధంగా ఉన్న స్థల పరిశీలన అంశాలను బేరీజు వేస్తే ఖమ్మం జిల్లా ముమ్మాటికి క్రీడా హబ్ అని చెప్పవచ్చని కితాబునిచ్చారు.

# ట్రాఫిక్ ఐలాండ్ వద్ద ఫాగింగ్ మిస్ట్ యంత్రాలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 07 నేటి శుభోదయ :గురువారం నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వేసవికాలంలో తీవ్ర ఎండల ప్రభావంతో ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నగరంలో పలు కూడళ్ల వద్ద ఎండ తీవ్రతను తగ్గించడానికి ఫాగింగ్ మిస్ట్ యంత్రాలను ఏర్పాటు చేయించి కోర్ట్ సర్కిల్ వద్ద పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.కమిషనర్ ఏర్పాటు చేసినటువంటి మిస్ట్ యంత్రాల పనితీరును ట్రాఫిక్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.కమిషనర్ మాట్లాడుతూ....సుమారుగా మూడు నుంచి నాలుగు డిగ్రీల వరకు మిస్టి యంత్రాల ద్వారా ఉష్ణోగ్రతను తగ్గించుకోవచ్చని వేసవి నుంచి కాస్త ఉపశమనం లభిస్తుందని తెలిపినారు.అదేవిధంగా ట్రాఫిక్ సిబ్బందికి ఎల్లవేళలా ఆరోగ్య రీత్య ఎదురయ్యే



ఇబ్బందులను రాబోయే రోజులలో తగు చర్యలు తీసుకొని సంక్షేమం కోసం కృషి చేస్తారని తెలిపారు.మిస్ట్ యంత్రాలను ఏర్పాటు చేయడానికి సహకరించిన వాసవి క్లబ్ వారికి ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రసాద్,ఇన్స్పెక్టర్ అశోక్ సిబ్బంది అనిల్,రహీం,నరేష్ షాకీర్,గాంధీ,శంకర్ లు పాల్గొన్నారు.

# జేఈఈ, బి- ఆర్చ్ 2026 మొదటి బ్యాచ్‌తోనే అద్భుత ఫలితాలు సాధించిన స్టెమ్‌స్పార్క్ విద్యార్థులు

ఖమ్మం, నేటి శుభోదయ :::స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు నేడు ప్రకటించిన జేఈఈ బి ఆర్చ్- 2026 ఫలితాలలో 468వ ర్యాంకు సాధించి మొదటి బ్యాచ్‌తోనే సంచలన విజయాలను సాధించి ప్రభంజనం సృష్టించటం జరిగింది. జేఈఈ బి ఆర్చ్ అండ్ బి - ప్లానింగ్ వంటి జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక పోటీ పరీక్షలలో 75 మంది పరిమిత విద్యార్థులతో మొదటి ప్రయత్నంలోనే మొదటి బ్యాచ్‌తో ప్రతిష్ఠాత్మక బి - ఆర్చ్ ఫలితాలలో అఖండ విజయాలను సాధించింది. స్టెమ్‌స్పార్క్ విద్యార్థులు జాతీయ స్థాయి వివిధ కేటగిరిలలో యం. అశ్రితమయి- 468, బి.వి.మోహన తారక్ - 884, బి.అవినాష్ - 993, బి.విహారిక - 1910, యం.వర్షిత్ - 1966, జె.అంజలీ - 1983, సి.హెచ్.గాయత్రి - 2178, బి.ప్రవీణ్-2234, పి.యన్.అనిరుద్ వర్మ - 3267, కె.శ్రీకర్ - 3541, యు.సత్యతేజస్విని - 4035, యం.తరుణ్ సాయి - 4842, వి.జ్ఞానశ్రీ - 5112, జి.హర్ష తేజస్విని - 5749 ర్యాంకులను సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ అభినందన కార్యక్రమములో స్టెమ్‌స్పార్క్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ అతి తక్కువ విద్యార్థులతో మొదటి బ్యాచ్‌లోనే జేఈఈ మెయిన్స్ లో 393వ ర్యాంకు తో పాటు జేఈఈ బి ఆర్చ్ అండ్ బి - ప్లానింగ్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో అత్యద్భుత ఫలితాలను సాధించడం జరిగింది. భవిష్యత్తులో స్టెమ్‌స్పార్క్ విద్యార్థులకు నీట్, ఐఐటీ సీట్ల సాధనే లక్ష్యంగా క్రమబద్ధమైన ప్రణాళికతో బోధన చేస్తామని తెలియజేసి జేఈఈ బి ఆర్చ్ అండ్ బి - ప్లానింగ్ లో ర్యాంక్ సాధించిన విద్యార్థులకు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గోని విద్యార్థిని, విద్యార్థులను అభినందిచారు.

# ఖమ్మంకు క్రికెట్ కళకు “రఘురాం” కసరత్తు

**స్టేడియం వేటలో ఎంపీ రామసహాయం**

**– రఘునాథపాలెం మండలం జింకల తండా, ఖమ్మం రూరల్ తల్లంపాడు వద్ద స్వయంగా గుట్టల పైకి ఎక్కి స్థలాల పరిశీలన**



ఖమ్మం, నేటి శుభోదయ ::: నగర సమీపంలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి కావాల్సిన సాధ్యాసాధ్యాలపై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ కోరిక మేరకు గురువారం ఆయన రఘునాథపాలెం మండలం జింకల తండా సమీపంలో గుట్టల ప్రాంతం, ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు వద్ద హైవే వెంట ఉన్న కొండల ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. స్టేడియం నిర్మాణానికి అనువైన స్థలం కోసం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.– శ్రమకోర్చి, గుట్టపైకి స్టేడియం నిర్మాణానికి విశాలమైన, అనువైన భూమిని గుర్తించే క్రమంలో ఎంపీ రఘురాం రెడ్డి శ్రమను లెక్కచేయకుండా రాళ్లు, రప్పలతో నిండిన గుట్టపైకి కాలినడకన ఎక్కారు. ఎగుడుదిగుడు మార్గాల గుండా ప్రయాణించి, గుట్టపై నుంచి చుట్టుపక్కల ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఖమ్మం క్రీడాకారుల కలల ప్రాజెక్టు అయిన క్రికెట్ స్టేడియం నిర్మాణానికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు ఎంపీ తెలిపారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, డీవైఎస్ఓ సునీల్ రెడ్డి, రఘునాథపాలెం ఎమ్మార్వో ఎస్.శ్వేత, ఖమ్మం రూరల్ ఎమ్మార్వో విజయేందర్ రెడ్డి, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక నర్స్ గా 8 యేళ్లు కుష్టు వ్యాధి వ్యాధిగ్రస్తులకు సేవ చేశా




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: అంతర్జాతీయ నర్స్ డే వారోత్సవాలలో తన జ్ఞాపకాలను వెల్లడించిన టీజీఐఐసి సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియం లో ఇంటర్ నేషనల్ నర్సింగ్ డే వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి నిర్మలా జగ్గారెడ్డి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయాలలోకి రాకముందు నర్స్ గా పనిచేసిన అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఒక మారుమూల గ్రామం నుండి వచ్చిన తాను నర్సింగ్ వృత్తి మీద ఎంతో ఇష్టం తో బీఎస్సీ నర్సింగ్ చదువుకున్నానని తెలిపారు. నర్స్ గా ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ వృత్తి జీవితం లో భాగంగా 8 సంవత్సరాలు కుష్టు రోగుల వార్డులో పని చేసి వారికి సేవలు అందించానని తెలిపారు. తన భర్త జగ్గారెడ్డి ప్రోత్సాహం తో ఉద్యోగం మానేసి రాజకీయాలలోకి వచ్చానని నర్సింగ్ విద్యార్థులకు తన అనుభవాలను వివరించారు.

# సిద్దారెడ్డి కళాశాల విశ్రాంత సూ పరిండెంటెంట్ సంజీవ రావు మృతి

**భౌతకకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన గుండాల కృష్ణ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: సిద్ధారెడ్డి కళాశాల సూ పరిండెంటెంట్ సంజీవ రావు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్.బి. ఐ.టి.,ఆర్జేసి విద్యాసంస్థ ల ఛైర్మన్ గుండాల కృష్ణ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తనకు అప్పగించిన పనిని నిబద్ధత తో పూర్తి చేసే వ్యక్తి సంజీవ రావు అని కొనియాడారు.ఆయన పదవీ విరమణ తర్వాత తమ ఎస్.బి. ఐ.టి.లో కూడా సూపరిండెంటెంట్ గా పనిచేశారని గుర్తు చేసుకున్నారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# సాలూరా చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్

**బక్రీద్ పండుగలో ముగా జీవాలు,వరి ధాన్యం ట్రాన్స్పోర్ట్ నేపథ్యంలో**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 07 నేటి శుభోదయ :గురువారం బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల సాలూర గ్రామ సరిహద్దు లోని చెక్ పోస్ట్ ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సందర్శించారు.బక్రీద్ పండుగలో మూగ జీవాలు,వరి ధాన్యం ట్రాన్స్పోర్ట్ నేపథ్యంలో చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న తనిఖీలను పరిశీలించారు.ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బందికి పలు ముఖ్య సూచనలు చేశారు.బక్రీద్ పండుగ నేపథ్యంలో అక్రమ రవాణా,అనుమానాస్పద వ్యక్తులు,వాహనాల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని కమిషనర్ ఆదేశించారు.ముఖ్యంగా అనుమానాస్పద వస్తువులు,నిషేధిత పదార్థాలు,అక్రమ నగదు రవాణా,ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు.తనిఖీల సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని,ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.రాత్రి వేళల్లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండి,సరైన భద్రతా పరికరాలు ఉపయోగించాలని సూచించారు.ప్రతి వాహనాన్ని అనుమానాస్పద కోణంలో పరిశీలిస్తూ,అవసరమైతే సాంకేతిక పరికరాల సహాయంతో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.అదేవిధంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమ భద్రత విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలని,రిఫ్లెక్టర్ జాకెట్లు ధరించడం,ట్రాఫిక్ నియంత్రణలో సమన్వయంతో వ్యవహరించడం అవసరమని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణలో చెక్‌పోస్టులు కీలక పాత్ర పోషిస్తాయని కమిషనర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బోధన్ ఎ.సి.పి శ్రీనివాస్,బోధన్ రూరల్ ఎస్.ఐ మచ్చేందేర్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వి వో ఏ ల జేఏసీ సమ్మె నోటీస్..

**తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వివోఏల 2000జేఏసీ ఆధ్వర్యంలో ముందస్తు సమ్మె నోటీస్......**




తిరుమలాయపాలెం మే 6 నేటి శుభోదయ: ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో తెలంగాణ రాష్ట్ర వివోఏ జేఏసీ ఆధ్వర్యంలో వివోఏలు మండల ఏపీఎంకు సమ్మె నోటీసును అందజేశారు. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంతవరకు విధులను బహిష్కరిస్తున్నట్లు వారు ప్రకటించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ఈనెల 6వ తేదీన జిల్లా కలెక్టరేట్‌లో సమ్మె నోటీసును అందజేసిన అనంతరం, 7వ తేదీన జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఎంపీడీవోలకు సమ్మె నోటీసులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 8వ తేదీ నుండి 17వ తేదీ వరకు విధుల బహిష్కరణ చేపడుతున్నామని, అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే 18వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా పూర్తి స్థాయి సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సందర్భంగావివోఏల జేఏసీ జిల్లా అధ్యక్షురాలు సుశీల ఆధ్వర్యంలో విడుదలైన ప్రకటనలో, వివోఏలకు కనీస వేతనం రూ.20 వేలు అమలు చేయాలని, శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, ఎన్ఆర్ పాలసీ వర్తింపజేయాలని, అర్హులైన వివోఏలకు పదోన్నతులు కల్పించాలని, రూ.20 లక్షల సాధారణ ఆరోగ్య భీమా సౌకర్యం అందించాలని, 58 ఏళ్ల వయో పరిమితిని సవరించాలని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలుగా వివోఏలు గ్రామాలలో మౌలిక వసతులు ఉన్న లేకపోయినా తమ వంతు కష్టపడుతూ ప్రజలకు అనువైన సేవలు అందిస్తూ 2000 రూపాయల జీతం నుండి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని, అయినా ప్రభుత్వం వారి సేవలను గుర్తింపు లభించడం లేదని ఇంకా వారిపై పని ఒత్తిడి భారం అదనంగా వేస్తున్నారే తప్ప సరియైన మౌలిక వసతులు కల్పనలో వారికి అందుబాటులో లేకపోయినా అని ఈ సందర్భంగా తెలియజేశారు. కనీసం ఇప్పటివరకు కొన్ని మండల కేంద్రాలలో వివోఏలకు ఆఫీసులు కూడా లేవని ఆఫీసులో ఉంటే కనీసం టాయిలెట్స్ సౌకర్యం కూడా లేకుండా విధులు నిర్వహిస్తున్నారని, గ్రామ దీపికలలో అందరూ మహిళలే ఉండటం మీటింగులు పెట్టినప్పుడు వారికి సరియైన వసతులు కల్పించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైన గాని ఇప్పటివరకి సర్దుకొని తమ విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం వివోఏలు అంటే చిన్నచూపు చూస్తుందని తమ ఆవేదనను వెల్లబుచ్చినారు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్ల కొనుగోలు కేంద్రాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలంటే కీలకపాత్ర వహించేది గ్రామదీపికలే, ఈ గ్రామ దీపికలు లేకుండా వడ్ల కొనుగోలు కేంద్రాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలంటే ప్రభుత్వానికి సాధ్యపడుతుందా మహిళలు తమ ఒంటరి పోరాటంతో ప్రభుత్వం ఎంత ఒత్తిడి పెట్టినా గానీ భరిస్తూ గత 15 20 సంవత్సరాల నుండి కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తుందని అటు రైతులకు ఇటు మహిళలకు వారధిగా ఉంటూ సంక్షేమ పథకాలలో వివో ఏల పాత్రని కీలకమని అయినా సరే ప్రభుత్వం వారిని చిన్నచూపు చూస్తూ ఇప్పటివరకు గుర్తించకపోవడం విడ్డూరంగా ఉందని తమ ఆవేదనను వెల్లబుచ్చినారు, ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి తమ న్యాయమైన కోరికలు తీర్చి చట్టబద్ధత కల్పిస్తూ మాకు న్యాయం చేయాలని ముందస్తుగా వారం రోజులు విధులు నిర్వహిస్తూ ఆ తర్వాత పూర్తిస్థాయిలో స్తంభింప చేస్తామని ఈ సందర్భంగా తెలియజేసినారు.

ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఈనెల 18వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వివోఏలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో వివో ఏల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల గౌరవ అధ్యక్షురాలు పోలూరు విజయలక్ష్మి ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ రమ కోశాధికారి పోలిశెట్టి అరుణ ఉపాధ్యక్షు లు నూకల వసంత కలమ్మ రాజేశ్వరి మేకల కృష్ణవేణి సామినేని రమణ గోపోజి ఉపేంద్ర ఇందిరా స్వరూప రాణి జి విజయ కుమారి పద్మ రాంబాయి డి ధనలక్ష్మి ఎం మాధురి సువర్ణ ఎం నాగమణి లలిత ఆశాకుమారి జయ పద్మ రాంబాయి బి కుసుమ జి విజయ కుమారి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## ఎమ్మెల్యేను కలిసిన మైనింగ్ శాఖ ఏడీ

**నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా భేటీ**

**పలు అంశాల పై చర్చ**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 07 నేటి శుభోదయ :నిజామాబాద్ మైనింగ్ శాఖ ఏడి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రమావత్ బాలు గురువారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.అనంతరం పలు అంశాల పై ఎమ్మెల్యే తో చర్చించారు.

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

**ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి**

**నిరుద్యోగులకు అండగా తెలంగాణ ప్రభుత్వం**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 07 నేటి శుభోదయ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా అనేక కార్యక్రమాలను చేపడుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో టాస్క్,డిట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది.గురువారం స్థానిక శ్రీరామ గార్డెన్ లో నిర్వహించిన జాబ్ మేళాకు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు ప్రసంగించారు.అటు విభాగాల వారిగా ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే సందర్శించి ప్రారంభించారు.సంబంధిత ప్రతినిధులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ..దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో నిరుద్యోగ అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అందుకు గాను స్కిల్ యూనివర్సిటీని సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నిజామాబాద్ లో



ఇంత పెద్ద స్థాయిలో జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు.ఇందులో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎంపిక కాబోతున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,డివైఎస్ఓ పవన్ కుమార్,ఆయా కంపెనీలు,టాస్క్,డిట్ ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోలసాని శ్రీనివాస్,ఉమ్మాజి నరేష్,ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్,ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ బాల్ రాజు,చిన్నా రెడ్డి,సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్,నాయకులు హన్మండ్లు,రాంచందర్ గౌడ్,సంతోష్ రెడ్డి,ఆయా శాఖల అధికారులు,విశేషంగా తరలివచ్చిన నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు సౌర విద్యుత్, సబ్సిడీ యంత్రాలపై అవగాహన




ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో సౌర విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ పథకమైన పీఎం కుసుమ్ లోని మొదటి, రెండవ విభాగాల ద్వారా లభించే ప్రయోజనాలను అధికారులు వివరించారు. విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ ఉమాకాంత్ మాట్లాడుతూ, శ్రీరామగిరి పంచాయతీలో ఇప్పటికే 249 సౌర



విద్యుత్ ప్లాంట్ల పనులు ప్రారంభమయ్యాయని, పీఎం సూర్యఘర్ పథకం ద్వారా 80 కనెక్షన్లు మంజూరు చేయడంతో పాటు గంగులనాచారం వరకు 3 కిలోమీటర్ల మేర విద్యుత్ లైన్లను విస్తరించామని వెల్లడించారు. అలాగే ఏన్కూరు, తిమ్మరావుపేట, గార్లఒడ్డు, బిఆర్ పురం ప్రాంతాల్లో విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యను అధిగమించడానికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. యంత్రలక్ష్మి పథకం కింద 50 శాతం రాయితీతో సాగు పరికరాలు పొందిన రైతులు ఈ సందర్భంగా సంతృప్తిని వ్యక్తం చేశారు. టీజీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతా ప్రమాణాలపై రైతులకు ప్రత్యేక దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడా ధర్మారావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

**- నిధుల్లో అత్యధిక భాగం మారుమూల ప్రాంతాలకే కేటాయిస్తా- మధిర, బోనకల్ మండలాల్లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి విస్తృత పర్యటన- రూ.52లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**


మధిర, బోనకల్, నేటి శుభోదయ :::: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. గురువారం ఆయన మధిర, బోనకల్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో రూ.52లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, పూర్తయిన పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు కేటాయించే నిధుల్లో అత్యధిక భాగాన్ని గ్రామాలు, మారుమూల ప్రాంతాలు, ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికి కేటాయిస్తానని ప్రకటించారు. వెనుకబడిన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రథమ ప్రాధాన్యతని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి, అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని, తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**- పర్యటన ఇలా**

బోనకల్ మండలంలోని తూటికుంట్ల గ్రామంలో రూ.5 లక్షలతో రెండు సిసి రోడ్లకు, చిరునోములలో రూ.4.50 లక్షలు, పెద్ద బీరవల్లిలో 4 లక్షలు, చిన్నబీరవల్లిలో 4.50 లక్షలు మరియు రాపల్లిలో రూ.4 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్లకు



శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ముష్టికుంటలో రూ.5 లక్షలు, బోనకల్ మండల కేంద్రంలో రూ.5 లక్షలతో పూర్తయిన రోడ్లను ఆయన ప్రారంభించారు. మధిర మండలంలో మధ్యాహ్నం అనంతరం మధిర మండలంలో పర్యటించి వంగవీడులో రూ.5 లక్షలు, నిధనపురంలో 5 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించగా, సిరిపురంలో రూ.5 లక్షలు మరియు రాయపట్నంలో 5 లక్షల రూపాయలతో చేపట్టనున్న కొత్త పనులకు శంకుస్థాపన చేశారు. ఒకే రోజు మొత్తం 12 ప్రాంతాల్లో సుమారు రూ. 52 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి పల్లెల్లో ప్రగతి పరుగులకు బాటలు వేశారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ కోటా రాంబాబు, మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పైడిపల్లి కిషోర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, సత్యనారాయణ రెడ్డి, సర్పంచులు తాళ్లూరి లక్ష్మీ నరసయ్య, పిల్లలమర్రి నాగేశ్వరరావు, అనుమోలు చంద్రకళ, బానోత్ జ్యోతి, చింతలచెరువు కోటేశ్వరరావు, తాళ్లూరి వెంకట్రావమ్మ, నాయకులు సాదినేని రాంబాబు, కన్నేటి సురేష్, బోయినపల్లి మురళి, నరసయ్య శాస్త్రి, సైదా నాయక్, బండి వెంకట్రావ్, గొడుగు కృష్ణ, కొరివి సురేష్, చింతపట్ల నరేష్, భాగం నాగేశ్వరరావు, తోటకూర వెంకటేశ్వరరావు, నవోత్తమ రెడ్డి, కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీడీ పరిశ్రమలో వేతనాల పెంపుదల చర్చలు సఫలం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 07 నేటి శుభోదయ :బీడీ పరిశ్రమలోని వివిధ కేటగిరీలకు చెందిన కార్మికుల నూతన వేతన ఒప్పందంపై హైదరాబాద్ లో స్వాగత్ గ్రాండ్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో బీడీ పరిశ్రమ యాజమాన్యాలకు,బీడీ కార్మిక సంఘాలకు మధ్య ఉదయం నుండి సాయంత్రం వరకు సుదీర్ఘంగా జరిగిన ఈ చర్చలలో బీడీ పరిశ్రమలో పనిచే స్తున్న బీడీ ప్యాకింగ్ కార్మికులకు నెలకు రూ 4500(చాటన్,బట్టి వాలా),ఇతర నెలసరి జీతాల ఉద్యోగులకు నెలకు రూ 2200,బీడీలు చుట్టే కార్మికులకు 1000 బీడీలకు 6 రూపాయల పెంపుదలకు బీడీ యాజమాన్య సంఘాలకు,బీడీ కార్మిక సంఘాలకు మధ్య ఒప్పందం కుదిరింది.ఈ ఒప్పందం తేదీ01-05-2026 నుండి తేదీ 30 -04-2028 వరకు అమలులో ఉంటుంది,ఈ చర్చలలో ది



తెలంగాణ బీడీ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హితేంద్రభాయ్ ఉపాధ్యాయ,రష్మికాంత్ పటేల్,రమన్ భాయ్,ప్రభాకర్,తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ,ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ల రాజన్న(నిర్మల్),శ్రీశైలం(సిద్దిపేట్),రాష్ట్ర సహాయ కార్యదర్శి మామిడ్యాల వెంకటి(నిజామాబాద్),జిందం ప్రసాద్(కరీంనగర్),రాష్ట్ర కోశాధికారి డి.రాజేశ్వర్(నిజామాబాద్)ఇతర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గిరిజనుల హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అల్లూరి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 07 నేటి శుభోదయ :గిరిజనుల హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు.అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని కోటగల్లీలో గల విగ్రహానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....మన్యం వీరుడి త్యాగం చిరస్మరణీయమన్నారు.బ్రిటిష్ పాలనకి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు.సమాజంలో అణగారిన వర్గాల కొరకు జీవించిన మహా నాయకుడన్నారు.యువతలో దేశభక్తి ధైర్యం సేవా భావం పెంపొందించాల్సిన అవసరాన్ని అల్లూరి జీవితం నేర్పుతోందని స్పష్టం చేశారు.అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆదేశాలతో నగరానికి చెందిన అడ్వకేట్ దేశపతి సుదర్శన్ రావు 1987లో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ప్రతి సంవత్సరం జయంతితో పాటు వర్ధంతిని నిర్విరామంగా చేస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు చింతకాయల రాజేందర్,మఠం పవన్,జ్యోతి మురళి,బంటు ప్రీతి ప్రవీణ్,మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం,దేవా తదితరులు పాల్గొన్నారు.

## యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రభుత్వం మరిన్ని అవకాశాలు కల్పించాలి...**

**తమ ట్రస్ట్ ద్వారా త్వరలో ఐటీ కంపెనీల్లో ఉద్యోగ మేళా..**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 07 నేటి శుభోదయ :నిరుద్యోగ యువత వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నగరంలోని శ్రీరామ గార్డెన్ లో నిర్వహించిన జాబ్ మేళాలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రభుత్వ ఉద్యోగాలు అందరికీ రావడం కష్టమని,కావున అందిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.కష్టపడి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు.అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేసిన మేళాలో ఎక్కువగా ఐటీ కంపెనీలు ఉండేలా చూడాలన్నారు.చాలామంది యువత రిజిస్ట్రేషన్ చేసుకుని ఉద్యోగాలు చేరడం లేదని,అలాకాకుండా అనుభవం వచ్చేవరకు ఉద్యోగం చేయాలని తెలిపారు.ధన్ పాల్ లక్ష్మీబాయి విట్టల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తొందర్లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఎక్కువ శాతం ఐటి కంపెనీలు ఉండేలా చూస్తామన్నారు.అనంతరం ఉద్యోగాలు పొందిన పలువురికి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు స్రవంతి రెడ్డి,మఠం పవన్,వైష్ణవి సుధా,మురళి జ్యోతి,అర్చన చిరంజీవి,జిల్లా యువజన క్రీడల అధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం వి ఓ ఏ ల సమ్మె బాట

**సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ .**




ఏన్కూర్, నేటి శుభోదయ:: ఏన్కూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐ కె పి, వి ఓ ఏ, జె ఏ సి ఆధ్వర్యంలో వీ ఓ ఏ లు తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తున్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు గురువారం మండలంలోని ఏపీఎం కార్యాలయంలో అధికారులకు వీఓఏలు సమ్మె నోటీసుతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వీ ఓ ఏ నాయకులు మాట్లాడుతూ.... గ్రామీణ పేదల అభివృద్ధి కోసం నిరంతరం సేవలందిస్తున్న వీఓఏలను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్నప్పటికీ, ఉద్యోగ భద్రత, సరైన వేతనం, సంక్షేమ సౌకర్యాల విషయంలో ప్రభుత్వం ఎలాంటిచర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.వీఓఏల ప్రధాన డిమాండ్లలో నెలకు ?20 వేల వేతనం, ప్రత్యేక హెచ్ఆర్ పాలసీ అమలు, సీసీ సదుపాయాల కల్పన, పెండింగ్‌లో ఉన్న టీఏ బిల్లుల చెల్లింపు, 58 సంవత్సరాల వరకు ఉద్యోగ భద్రత వంటి అంశాలు ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు మే 18 లోపు ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. సమ్మెకు ముందు పలు దశల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే జిల్లా పీడీలకు వినతిపత్రాలు అందజేయగా, మండల కేంద్రాల్లో ఏపీఎం, ఎంఎస్, వీఓఓబీ అధికారులకు సమ్మె నోటీసులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే మే 9న స్థానిక ఎమ్మెల్యేలను కలిసి సమస్యలను వివరించనున్నట్లు తెలిపారు. మే 13న రాష్ట్రవ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలతో నిరసనలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రతి వీఓఏ ఉద్యమంలో చురుకుగా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.

## 46 డివిజన్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 46వ డివిజన్ నందు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సుమారు 108 లక్షల రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించబోవు సిసి రోడ్లు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిని వారికి అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. డివిజన్ ని అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యత నాది అని తెలిపారు, అభివృద్ధి పనులకు ప్రజల సహకరించాలని కోరారు. అభివృద్ధి విషయంలో రాజీ పడనని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో, అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని అన్నారు. స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి మురికి కాల్వల నిర్మాణానికి, సిసి రోడ్ల నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి తుమ్మల కి, యువ నాయకులు తుమ్మల యుగంధర్ కి, మేయర్ కి కమిషనర్ కి మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. నాణ్యమైన పనులు చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు జరపాలని కోరారు. ముున్ముందు కాలంలో డివిజన్ ను మరింత అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ప్రభుత్వ అధికారులు, పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## మోడీ బహిరంగ సభకు భారీగా బీజేపీ కార్యకర్తలు తరలిరావాలి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 07 నేటి శుభోదయ :నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా తెలంగాణ పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా మే 10వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే మోదీ బహిరంగ సభకు ఇందూర్ జిల్లా నుండి ఎంపీ అర్వింద్ ధర్మపురి ఆధ్వర్యంలో సుమారు 15,000 మంది కార్యకర్తలు,అభిమానులు ఈ సభకు తరలివెళ్లి విజయవంతం చేయనున్నారు.పశ్చిమ బెంగాల్,అస్సాం,పాండిచ్చేరి తరహాలోనే తెలంగాణలో కూడా 'డబుల్ ఇంజన్ సర్కార్' ఉంటేనే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం ఒక్కో ఇంటికి ?1,60,000తో పాటు ఈజీఎస్ కింద మరో ?60,000 మొత్తంగా ?2,20,000 అందిస్తోంది.కేంద్రం ఇస్తున్న నిధులను ఇస్తూ,రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తన వంతుగా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్రం నేరుగా సర్పంచుల ఖాతాల్లో వేస్తున్న నిధులను,రాష్ట్ర ప్రభుత్వం తన ఖజానా ఖాళీ అవ్వడంతో అక్రమంగా ఫ్రీజ్ చేసి మళ్లించుకుంటోంది.పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలను చూసి ప్రస్తుత రేవంత్ ఉద్దీన్ ప్రభుత్వం భయపడుతోంది.అందుకే రాష్ట్రంలో లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించడానికి వెనుకాడుతోంది.2016లో కేవలం 3 సీట్లు ఉన్న పశ్చిమ బెంగాల్‌లో కార్యకర్తల కష్టంతో 2026 నాటికి 200 పైచిలుకు సీట్లు ఎలా సాధించామో,తెలంగాణలో కూడా ప్రస్తుతం ఉన్న 8 సీట్ల నుండి వచ్చే ఎన్నికల్లో 80 కాదు.. ఏకంగా సెంచరీ (100o) సీట్లతో అధికారంలోకి రావడం ఖాయం.ఈ చారిత్రాత్మక బహిరంగ సభకు నిజామాబాద్ జిల్లాలోని బీజేపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ యొక్క భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని దినేష్ పటేల్ కులాచారి కోరారు.ఈ యొక్క మీడియా సమావేశంలో పోతన్ కార్ లక్ష్మీనారాయణ,నాగోల్ల లక్ష్మీనారాయణ,న్యాలం రాజు,ప్రమోద్ కుమార్,నాయిడి రాజన్న,బద్దం కిషన్,పుట్ట వీరేందర్,బీలోజి నాయక్,అనంతరెడ్డి,పడాల భూపతి,అంబదాస్ రావు,పసునూరి రమేష్,ఇప్పాకాయల కిషోర్,యాదాల నరేష్,అమంద్ విజయ్ కృష్ణ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు కేసుతో మీకేం సంబంధం

**- ఆ కేసు టీడబ్ల్యూజేఎఫ్ కు సంబంధం**

**- టీడబ్ల్యూజేఎఫ్ తో బసవపున్నయ్య,రాంచందర్ లకు సంబంధం లేదు**



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీలపై తాను హైకోర్టులో వేసిన కేసు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) యూనియన్ కే సంబంధం ఉందని, యూనియన్ నుంచి తనను ఎవరూ బహిష్కరించలేదనీ, టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షుడిగా తాను కోర్టు లో కేసు వేయడం జరిగిందనిఆ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య స్పష్టం చేశారు. ఈ కేసుతో తమకు సంబంధం లేదంటున్న పిల్లి రాంచందర్, బసవపున్నయ్య అనే వ్యక్తులు తమ టీడబ్ల్యూజేఎఫ్ సంఘానికే సంబంధం లేరని, వారు తమ సంఘం నాయకులు కదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ యూనియన్ కు అక్రెడిటేషన్ కమిటీ ల్లో ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం వల్ల కమిటీల్లో తమ వాయిస్ లేక చాలా మంది జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో తాను ప్రభుత్వం పై కేసు వేశానే తప్ప, జర్నలిస్టులకు అన్యాయం చేయడం కోసం కాదని అన్నారు. తమ యూనియన్ నుంచి తొలగించబడిన వ్యక్తులు స్వప్రయోజనాలు, వారి పత్రిక ప్రయోజనాలు పొందడం కోసం ప్రభుత్వంతో కుమ్మక్కై నాపై గోబెల్ ప్రచారం చేస్తున్నారని మామిడి సోమయ్య ఖండించారు. తాను ఒక జర్నలిస్టు యూనియన్ స్థాపించి గత 20 ఏళ్ళుగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న నాపై కొందరు కుట్రపన్ని యూనియన్ లో లేకుండా చేయాలనుకున్నారని, కానీ నావైపు ఉన్న మెజారిటీ జర్నలిస్టులు వాళ్ళ ఆటలు సాగనీయలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మీడియా అక్రెడిటేషన్ల జీవో 252 ప్రకారం రాష్ట్ర, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీలలో తమ టీడబ్ల్యూజేఎఫ్ సభ్యులకు ప్రాతినిధ్యం కల్పించాలని, లేదంటే కమిటీ నిర్ణయాలు అమలు కాకుండా చూడాలని కోరుతూ తాను హైకోర్టు ఆశ్రయించడం జరిగిందని తెలిపారు.తనను టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ నుంచి బహిష్కరించినట్లు చట్టవిరుద్ధమైన ప్రకటన చేసిన బసవపున్నయ్య, పిల్లి రాంచందర్ లపై కోర్టులో కేసు వేయడం జరిగిందని, అదేవిధంగా కార్మిక శాఖలో ఫిర్యాదు కూడా చేశామని పేర్కొన్నారు. అబద్దపు ప్రచారాలతో అసలు సమస్యను పక్కదారి పట్టిస్తున్నారని, తమ నేతృత్వంలోని టీడబ్ల్యూజేఎఫ్ కు కార్మిక శాఖ గుర్తింపు ఇచ్చిందన్న విషయం అవాస్తవమని అన్నారు.తాను కోర్టులో వేసిన కేసు పెండింగ్ లో ఉండగా కార్మిక శాఖ గుర్తింపు ఎలా ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. తప్పుడు ప్రచారంతో ఇటు జర్నలిస్టులను,అటు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. అబద్దపు మాయ మాటలతో అటు ప్రభుత్వాన్ని, ఇటు అధికారులను మచ్చిక చేసుకొని తమ సంఘం ద్వారా లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ పైన గానీ, సంఘం వ్యవస్థాపకుల పైన గానీ మరోసారి తప్పుడు ప్రచారం చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు.

## కాంగ్రెస్,బీజేపీలపై మండిపడిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ :::జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు కమ్మక్కు రాజకీయాలు చేస్తూ ప్రాంతీయ పార్టీల అస్థిత్వాన్ని దెబ్బతీయాలని కుయుక్తులు పన్నుతున్నాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకావడం లేదని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణను అభివృద్ధి చేయడం లేదన్నారు.ఛోటా భాయ్-బడే భాయ్ ఒకటయ్యారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 69 సార్లు ఢిల్లీ వెళ్లారని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్ షాలను పలుమార్లు కలిశారని పేర్కొన్నారు.ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ తెలంగాణ భవన్ గురువారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, రెండు జాతీయ పార్టీలు "డైవర్షన్ పాలిటిక్స్"చేస్తున్నాయని చెప్పారు.ఇందులో భాగంగానే కేంద్ర మంత్రి బండి సంజయ్, రేవంత్ రెడ్డిలు బీఆర్ఎస్ అగ్ర నాయకులను ఉద్దేశించి నోటికొచ్చినట్టుగా మాట్లాడుతున్నారని ఎంపీ రవిచంద్ర నిశితంగా విమర్శించారు.శాంతిభద్రతలను కాపాడాల్సిన గురుతర బాధ్యత కలిగిన సంజయ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుపై అనుచితమైన వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఉండి ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి పేగులు తీసి మెడలో వేసుకుంటా,కనుగుండ్లలో గోలీలు ఆడుకుంటా,తొండలు ఎక్కిస్తానంటూ తొండి మాటలు మాట్లాడుతుండడం శోచనీయమని ఎంపీ వద్దిరాజు అన్నారు.ఈ విధమైన వ్యాఖ్యల్ని ఖండిస్తూ మాట్లాడితే ప్రధాన ప్రతిపక్షానికి చెందిన నాయకులపై కేసులు బనాయించి,దాడులకు దిగి వేధింపులకు పాల్పడుతున్నారన్నారు.ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్,పాడి కౌశిక్ రెడ్డిల అధికారిక క్యాంప్ ఆఫీసులు,వాహనాలపై దాడికి దిగి విధ్వంసం చేయడం హేయమైన చర్య అని ఎంపీ రవిచంద్ర అన్నారు.గౌరవప్రదమైన కేంద్ర మంత్రి హోదాలో ఉండి శాంతిభద్రతలు పరిరక్షించాల్సిన సంజయ్ ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణ పర్యటనకు విచ్చేస్తున్న సమయంలో ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తే విధంగా వ్యాఖ్యలు చేయడం విచారకరమన్నారు.ఇకనైన అనవసరమైన,అనుచితమైన మాటలకు స్వస్తి చెప్పి కేంద్రం నుండి రాష్ట్రాభివృద్ధికి మరిన్ని నిధులు తేవడం దృష్టి సారించాల్సిందిగా సంజయ్, రేవంత్ రెడ్డిలకు ఎంపీ వద్దిరాజు హితవు పలికారు.

## రైతు డిక్లరేషన్ పై మండిపడిన ఎంపీ వద్దిరాజు



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: వరంగల్ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో 2023 మే 6వతేదీన సభ పెట్టి ఆర్భాటంగా ప్రకటించిన "రైతు డిక్లరేషన్"అమలు ఎంతవరకు వచ్చిందో స్పష్టం చేయాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కాంగ్రెస్ అధినేత రాహూల్ గాంధీని సూటిగా ప్రశ్నించారు.ఈ డిక్లరేషన్ పేరిట అమాయకులైన రైతన్నల ఓట్లు దండుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.ఈ డిక్లరేషన్ అమలు,అన్నదాతలకు కాంగ్రెస్ చేసిన మేలు గురించి చర్చించేందుకు వరంగల్ లేదా ఖమ్మం, హైదరాబాద్ వస్తారా? ఢిల్లీ రమ్మంటారా? అందుకు సిద్ధమేనా అంటూ రాహూల్ గాంధీకి ఎంపీ రవిచంద్ర సవాల్ విసిరారు.హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఎంపీ రవిచంద్ర గురువారం మధ్యాహ్నం మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీ మాలోతు కవితలతో కలిసి విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, పుట్టెడు కష్టాల్లో ఉన్న రైతులకు మనోధైర్యాన్ని ఇచ్చేందుకు వరంగల్ లో బుధవారం ఏర్పాటు చేసిన "రైతు సంగ్రామ సదస్సు"విజయవంతమైందన్నారు. సదస్సుకు రైతులు పెద్దసంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చారని,ఈ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉత్తేజిత ప్రసంగం చేశారన్నారు.ఇది చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్లుగా అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు పెట్టుబడి సాయంగా"రైతుబంధు"ప్రవేశపెట్టి,సాగునీళ్లతో పాటు 24గంటలు ఉచిత విద్యుత్ అందించడంతో బంగారం మాదిరిగా పంటలు గొప్పగా పండించారని చెప్పారు.నాడు మంత్రులు స్వయంగా కల్లాలు, మార్కెట్ యార్డులు స్వయంగా తిరిగి రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు అయ్యేలా కష్టపడ్డారన్నారు.అందుకు భిన్నంగా ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ధాన్యం కొనే పరిస్థితి కనిపించడం లేదన్నారు.రోడ్లపై ఎక్కడ చూసినా ధాన్యం రాశులే కనిపిస్తున్నాయని,రైతులు ఇండ్లలో కాకుండా 40,50 రోజుల నుంచి రోడ్లపై, కొనుగోలు కేంద్రాలలోనే పడిగాపుపడుతున్నారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.ఈ ప్రభుత్వం అన్నదాతలను చిన్నచూపు చూస్తున్నదని,పంట కొనుగోళ్లపై ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తమకు జరిగిన మేలు గురించి,ప్రస్తుత ప్రభుత్వంలో కొనసాగుతున్న అన్యాయం గురించి రైతన్నలు పోల్చుతూ బాధపడుతున్నారని, ఆవేదన చెందుతున్నారని ఎంపీ వద్ది రాజు పేర్కొన్నారు.పంట కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం సర్దుబాటు కూడా చేయడం తెలియదా?అని ఆయన నిలదీశారు.కేటీఆర్ రైతు రాహూల్ గాంధీ మూడేళ్ల కిందట ఇచ్చిన రైతు డిక్లరేషన్ గురించి అడిగారని,ఊహించిన దానికంటే ఎక్కువ మంది ఈ సదస్సుకు తరలివచ్చారని చెప్పారు.కాంగ్రెస్ పాలనలో కరెంట్, సాగునీటి కష్టాలు రోజురోజుకు తీవ్రం అవుతున్నాయని,యూరియా సరఫరాలో ఘోరంగా విఫలమైందని ఎంపీ రవిచంద్ర వివరించారు.పంటలకు బోనస్ చెల్లిస్తామని చెప్పి కేవలం 25 కోట్లు మాత్రమే ఈ సర్కారు విడుదల చేసిందని,7,625 కోట్లు ఎగ్గొట్టిందని ఎంపీ వద్దిరాజు తెలిపారు.అన్నదాతలకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన ఉండి బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి,వై.సతీష్ రెడ్డిలు పాల్గొన్నారు.

# రైతు డిక్లరేషన్ హామీలన్నీ అమలు చేస్తున్నాం

**: డిసిసి అధ్యక్షుడు నగేష్ రెడ్డి....**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 07 నేటి శుభోదయ :ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్ రెడ్డి అన్నారు.నందిపేట మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియ గురించి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోలు సక్రమంగా జరుగుతోందని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు రైతు శ్రేయస్సు కోసం పరితపిస్తుందని,అందులో భాగంగానే ఏకకాలంలో రైతు రుణమాఫీ,రైతు భరోసాతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు.రైతు డిక్లరేషన్ హామీలన్నీ తూచా తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని,గత ప్రభుత్వ పాలనలో హామీలు తప్ప పేదలకు ఇండ్ల నిర్మాణాలు జరగలేదన్నారు.కొత్తగా రాష్ట్రంలో లక్షలాదిమందికి తెల్ల రేషన్ కార్డులు జారీ చేసి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని,గత ప్రభుత్వం ఇచ్చిన దొడ్డు బియ్యంను లబ్ధిదారులు కిరాణా దుకాణాల్లో విక్రయించుకునే పరిస్థితి ఉండేదని,ఇప్పుడు తమ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంను అన్నం వండుకొని తింటున్నారని,ఈ సన్న బియ్యం పథకం పేదల ఆకలి తీరుస్తోందని నగేష్ రెడ్డి పేర్కొన్నారు.ఆయన వెంట ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి,స్థానిక సర్పంచ్ సిలిండర్ లింగం,సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్,ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలకు దాహం తీర్చిన సర్పంచ్ స్వాతి, ఉప సర్పంచ్ శ్రీనునాయక్



ఖమ్మం, నేటి శుభోదయ :::రఘునాథపాలెం మండలం హర్యాతండా గ్రామంలో మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని గ్రామ సర్పంచ్ స్వాతి, ఉప సర్పంచ్ శీను నాయక్, సెక్రటరీ రాము, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్ రావు, బానోతు బావుసింగ్, బానోతు ప్రసాద్, అజ్మీర వెంక, బానోతు రంగా తదితర నాయకుల ఆధ్వర్యంలో దారిన వెళ్లే ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచి నీళ్ల కుండలను ఏర్పాటు చేశారు.ఎండ తీవ్రత అధికంగా ఉన్న ఈ సమయంలో ప్రజలకు ఉపశమనం కలిగించేలా చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అభినందించారు. ప్రజల పట్ల తమ బాధ్యతను గుర్తించి సేవాభావంతో ముందుకు వస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పోషకాహారం పంపిణీ చేసిన సర్పంచ్ బానోత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘునాథపాలెం మండలం హర్యాతండా గ్రామంలో గర్భిణీ ల ఆరోగ్యం దృష్ట్యా ప్రత్యేక పోషకాహార పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బానోత్ స్వాతి, ఉప సర్పంచ్ బానోతు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు లక్ష్మి, బానోత్ జ్యోతి సహకారంతో గర్భిణీ మహిళలకు పాలు, గుడ్లు, బియ్యం తదితర పోషకాహార సరుకులను అందజేశారు.తల్లి, శిశు ఆరోగ్యం గ్రామ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని పేర్కొన్న ప్రజాప్రతినిధులు, గర్భిణీ లు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో పాటు గ్రామ స్థాయిలో కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు. మండుతున్న ఎండల్లో సైతం గర్భిణీ మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతూ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# పేదరికాన్ని జయించి చైతన్య సాయి 'డాక్టర్' అయ్యాడు

**- డీసీఎం డ్రైవర్ కొడుకు అద్భుత విజయం- ప్రభుత్వ పాఠశాల నుంచి మెడికల్ కాలేజ్ వరకూ...- తల్లిదండ్రుల త్యాగానికి గర్వకారణమైన కుమారుడు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: కష్టపడి చదివే గుణం, కన్నవారి కష్టాన్ని తీర్చాలనే తపన ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా ముద్దాడవచ్చని ఖమ్మం బిడ్డ నామవరపు చైతన్య సాయి నిరూపించారు. ఖమ్మం నగరంలోని జహీర్‌పుర, గుట్టల బజార్ ప్రాంతానికి చెందిన నామవరపు చైతన్య సాయి తన కృషి, పట్టుదల, చదువుపట్ల ఉన్న మక్కువతో డాక్టర్‌గా ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం పరిధిలోని మహబూబ్‌నగర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో అతి సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఈ యువకుడు బుధవారం సాయంత్రం డాక్టరేట్ పట్టా అందుకొని తన తల్లిదండ్రుల కలలను నిజం చేశాడు.తల్లి నామవరపు రేణుక గృహిణిగా, తండ్రి నామవరపు కోటయ్య డీసీఎం డ్రైవర్‌గా ఎన్నో కష్టాలు పడుతూ కుమారుడిని చిన్ననాటి నుంచే ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. ఆర్థిక ఇబ్బందులు అడుగడుగునా ఎదురైనా, "చదువే భవిష్యత్తు" అనే నమ్మకంతో కుమారుడి విద్య కోసం తల్లిదండ్రులు చేసిన త్యాగం చివరకు ఫలించింది.చిన్నప్పటి నుంచే చదువులో మెరిట్ విద్యార్థిగా గుర్తింపు తెచ్చుకున్న చైతన్య సాయి, క్రమశిక్షణతో చదువుకుంటూ ప్రతి తరగతిలోనూ ప్రత్యేక ప్రతిభ కనబరిచేవాడు. పెద్దల పట్ల గౌరవం, లక్ష్యంపై అచంచల నమ్మకం, కష్టపడే స్వభావం అతడిని ఈ స్థాయికి తీసుకువచ్చాయి. దళిత కుటుంబానికి చెందిన చైతన్య సాయి ఎంతో పోరాటం చేసి మెడికల్ సీట్ సాధించాడు. అనంతరం కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ పరిధిలోని మహబూబ్‌నగర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో మెడిసిన్ విద్యను పూర్తిచేసి డాక్టర్‌గా పట్టా పొందాడు. డాక్టరేట్ పట్టా అందుకున్న క్షణంలో తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఎన్నో కష్టాలను భరించి చదివించిన తమ కుమారుడు డాక్టర్‌గా ఎదగడం చూసి కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. గుట్టల బజార్ ప్రాంతంలోనూ ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి. స్థానికులు, బంధువులు, స్నేహితులు చైతన్య సాయికి శుభాకాంక్షలు తెలుపుతూ అతని విజయాన్ని గర్వంగా కొనియాడారు."పేదరికం చదువుకు అడ్డంకి కాదు... పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు" అని చైతన్య సాయి విజయం మరోసారి నిరూపించింది. కష్టపడి చదివితే సమాజంలో గౌరవం, గుర్తింపు ఎలా వస్తాయో ఈ యువ డాక్టర్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో నామవరపు సైదమ్మ, కొత్తపల్లి వీరమణి, కుక్కల వసంత, కొత్తపల్లి ప్రసాద్, కొత్తపల్లి మేఘన, కొత్తపల్లి సంధ్య, హనీ తదితరులు పాల్గొని చైతన్య సాయిని అభినందించారు.

## 19 వరకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఫీజు గడువు

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక ఎస్ ఆర్ బి జి ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉన్న డా.బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రాంతీయ అధ్యయన కేంద్రంలో డిగ్రీ ప్రథమ సంవత్సరం రెండవ సెమిస్టర్, ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్, తృతీయ సంవత్సరం ఆరవ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు తమ పరీక్ష ఫీజులను ఈ నెల 19 వతేదీ వరకు ఆన్లైన్లో లేదా మీ సేవా కేంద్రాల్లో చెల్లించాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా, అధ్యయన కేంద్ర కోఆర్డినేటర్ డా.బి.వీరన్న సంయుక్త ప్రకటనలో గురువారం తెలిపారు. పరీక్షలు జూన్ 14నుంచి ప్రారంభ కానున్నాయని వెల్లడించారు.సైన్స్ విద్యార్థులు పరీక్ష ఫీజు తో పాటు ప్రాక్టికల్ పరీక్షల ఫీజులను కూడా చెల్లించాలని, రసీదులను భద్ర పరుచుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు డాక్టర్ బి ఆర్ ఐతీ.దీ=ూూఖ.ాఅశ్రీఱఅవ.ఱఅ వెబ్ సైట్ ను సందర్శించాలని తెలిపారు.

## పంచాయతీ కి శవ పేటిక బహుకరణ




నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: పంచాయతీ కి శవ పేటిక ను గ్రామానికి చెందిన విద్యుత్ సంస్థ డీఈఈ ధీరావత్ కోటేశ్వరరావు పంచాయతీ కి అందించారు. గురువారం కార్యాలయం లో సర్పంచ్ దీరావత్ ఆశోకరాణి ఆధ్వర్యంలో పంచాయతీకి అప్పగించారు. ఈ సందర్భంగా చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి మాట్లాడారు. చివర మజీలీ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కోటేశ్వరరావు శవ పేటిక ను ఉచితంగా అందించారని తెలిపారు. ఎవరి వద్ద చందాలు అడగకుండా గ్రామస్తుల సౌకర్యార్ధం పంచాయతీ కి కొనుగోలు చేసి అందించటం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాభివృద్ధి కి చందాలు లేకుండా ప్రభుత్వం నిధులతో అన్ని-సౌకర్యాలు కల్పించే విధంగా ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజారాంపేట సొసైటీ అధ్యక్షుడు ధీరావత్ బాలాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ సీత్యా, గ్రామ పెద్దలు భూక్యా గోబ్రియా, రమణ, మోహాన్రావు. కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సోము తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి

**: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**- దేశవ్యాప్తంగా ఖమ్మం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకుని వచ్చాం -ప్రజలకు సేవ చేయడమే జీవిత లక్ష్యం - ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రివర్యులు తుమ్మల**





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజలకు మెరుగైన మౌళిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం రాజకీయాలకతీతంగా కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో పర్యటించి పలు సీసీ డ్రైన్, రోడ్డు నిర్మాణ పనులకు, యుపిఎస్ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, నేతాజీ పార్క్, డి.ఎఫ్.టి. స్కీమ్ క్రింద త్రాగునీరు సరఫరా సౌకర్యాన్ని మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు.ముందుగా 46 వ డివిజన్ సారథి నగర్ ఆర్.యు.బి వద్ద మున్సిపల్ సాధారణ నిధులు ఒక కోటి 8 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, పంపింగ్ వెల్ 33వ డివిజన్ లో సుడా నిధులు 30 లక్షలతో, 34 వ డివిజన్ లో 53 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణపనులకు, 32వ డివిజన్ గుట్టల బజార్ లో 30 లక్షలతో, 50 లక్షలు సాధారణ నిధులతో సీసీ కాలువల నిర్మాణ పనులకు, 40వ డివిజన్ నిజాంపేటలో 66.50 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు, 55వ డివిజన్ వేణుగోపాల్ నగర్ లో 101.60 లక్షలతో సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు, 50వ డివిజన్ రాపర్తి నగర్ బైపాస్ రోడ్డు వద్ద చౌదరి హోటల్ నుండి రైల్వే కల్వర్టు వరకు ఒక కోటి 50 లక్షలతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు, 15వ డివిజన్ లో 30 లక్షలతో అదనపు గదుల నిర్మాణ, మరమ్మత్తు పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. అలాగే 55వ డివిజన్ బ్యాంక్ కాలనీలో 39.40 లక్షలతో నిర్మించిన సీసీ డ్రైన్, కల్వర్టు లను, 12వ డివిజన్ లకారం ట్యాంక్ బండ్ వద్ద 49.80 లక్షలతో ఏర్పాటు చేసిన నేతాజీ పార్క్ ను, 15వ డివిజన్ అల్లిపురం లో అమృత్ నిధులు కోటి 60 లక్షలతో నిర్మించిన 9 లక్షల లీటర్ల సామర్థ్యం గల మంచినీటి వాటర్ ట్యాంక్, మున్సిపల్ నిధులు కోటి 50 లక్షలతో ఏర్పాటు చేసిన డ్రింక్ ఫ్రమ్ ట్యాప్ సరఫరాను మంత్రివర్యులు ప్రారంభించారు.అనంతరం అల్లీపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చుట్టుపక్కల ఉన్న ప్రతి ఒక్కరికి మనకు ఉన్న అవకాశం మేరకు సేవ చేసే అవకాశం మనకు లభించిందని, దానిని గత 5 సంవత్సరాలుగా చక్కగా నిర్వహించిన కార్పోరేటర్లకు మంత్రి అభినందనలు తెలిపారు.ఖమ్మం ప్రజలు, శ్రీ రామ చంద్ర మూర్తి ఇచ్చిన అవకాశం మేరకు గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్నానని, మొదట ఎన్టీఆర్ ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని, అన్ని పార్టీలలో సముచితమైన స్థానం, గౌరవం తనకు లభించిందని అన్నారు. పల్లె పల్లెకు రహదారి, మంచి నీరు విద్యా, వైద్యం సౌకర్యంతో పాటు భారీ ప్రాజెక్టులు కూడా తీసుకుని వచ్చి ఖమ్మం జిల్లా చరిత్రలో తనకు ఒక పేరు ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా ఖమ్మం జిల్లాకు మంచి పేరు వచ్చే విధంగా పని చేసామని అన్నారు. నేను తప్పు చేస్తే ప్రజలకు చెడు పేరు వస్తుందని ఒక యజ్ఞం చేసినట్లుగా నిష్టగా రాజకీయం చేస్తున్నానని అన్నారు. జీవితంలో తనకు ఇంతటి గౌరవం తీసుకుని వచ్చిన ప్రజలకు మనస్ఫూర్తిగా పని చేస్తున్నానని అన్నారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ ఖమ్మం ప్రజల మన్నలను పొందాలని భగవంతుని కోరుకుంటూ ఐదు సంవత్సరాలు విజయ వంతంగా పదవికాలం పూర్తి చేసుకున్న కార్పొరేటర్లకు మంత్రి అభినందనలు తెలిపారు. ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ 24 గంటల పాటు నీరు వచ్చే విధంగా అల్లిపురంలో వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కారణంగా ఇక్కడ తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం నగరంలో ప్రభుత్వ వైద్య కళాశాల, స్వామి నారాయణ కళాశాల, ఇస్కాన్ టెంపుల్, వెలుగు మట్ల అర్బన్ పార్క్, ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నగర అభివృద్ధి కోసం గత 5 సంవత్సరాలుగా ఖమ్మం నగర పాలకవర్గం కృషి చేసిందని అన్నారు. అనంతరం మంత్రివర్యులు మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డిసిహెచ్ఎస్ గంగాధర్, ఆర్డీఓ శ్రీనివాస్, మున్సిపల్ డిఈ శ్రీనివాస్, ఏఈ నవజ్యోతి, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

